జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 360 | హైదరాబాద్, అక్టోబరు 21 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణకు ప్రధాని మోదీ ప్లాన్..

### చమురు సంస్థల సీఈఓలతో కీలక భేటీ

ఢిల్లీ, అక్టోబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: : దేశంలో కొన్ని రోజుల నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రపంచంలోని దిగ్గజ ఆయిల్ కంపెనీల సీఈఓలతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం సమావేశమయ్యారు. వర్చువల్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ అతిపెద్ద కంపెనీలతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ, ప్రపంచంలోని అతిపెద్ద చమురు సంస్థ అయిన సౌదీ ఆరామ్?కో సీఈవో అమిన్ నాసర్, రష్యాకు చెందిన రోస్?నెఫ్ట్ సీఈవో డా. ఇగోర్ సెచిన్ సహా పలు కంపెనీల ప్రతినిధులతో ప్రధాని మోదీ చర్చలు జరిపారు. పెట్రోలియం నిక్షేపాల అన్వేషణ, భారత్ లోని హైడ్రోకార్బన్ రంగంలో ఉత్పత్తి, ఉద్గారాల తగ్గింపు, పెట్టుబడి వంటి అంశాల గురించి ప్రధాని మోదీ సంభాషించారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ హాజరయ్యారు. దేశంలో పెట్రోల్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న తరుణంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.దేశంలో కొన్ని రోజుల నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో పెట్రోల్ డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు పెరుగుతుండటంతో వాహనదారుల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. (మిగతా 2లో..)

# గంజాయిపై యుద్ధం

### విద్యాసంస్థల వద్ద నిఘా పెంచండి
### ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష
### గంజాయి సాగు, వినియోగంపై ఉక్కుపాదం మోపాలి
### డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆదేశం



హైదరాబాద్, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరుగుతోందని, గంజాయిపై యుద్ధం ప్రకటించాలని సీఎంహొకేసీఆర్‌హొఅధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ సాగు, వినియోగంపై ఉక్కుపాదం మోపాలన్నారు. పరిస్థితి తీవ్రం కాకముందే గంజాయి అక్రమ సాగు అరికట్టాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఎంతో ఆవేదనతో ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అమాయకులైన యువకులు గంజాయి బారిన పడుతున్నారని, నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని ఆదేశించారు. గంజాయిని నిరోధించేందుకు డీజీ స్థాయి అధికారిని నియమించి.. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను బలోపేతం చేయాలని చెప్పారు. ఈ క్రమంలోనే విద్యాసంస్థల దగ్గర కూడా ప్రత్యేక నిఘా కూడా పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల సంఖ్యను పెంచాలని కూడా సూచించారు. తెలంగాణ పోలీస్‌కు బెస్ట్ పోలీస్ అని పేరుందని.. దాన్ని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

## లఖీంపూర్ ఘటనపై సుప్రీంకోర్టులో విచారణ



న్యూఢిల్లీ, అక్టోబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీ ఘటనపై బుధవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో యూపీ ప్రభుత్వం తరపున హరీష్ సాల్వే.. ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ?కాగా, ఘటన తర్వాత తీసుకున్న చర్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు ఎంత మందిని అరెస్ట్ చేశారని సుప్రీంకోర్టు హరిష్ సాల్వేని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా.. నలుగురిని అరెస్ట్ చేశామని యూపీ అడ్వకేట్ జనరల్ (మిగతా 2లో..)

## అడుగులో అడుగేసి నడిస్తే.. నన్ను మధ్యలో వచ్చారంటున్నారు.. : ఈటల



హుజూరాబాద్, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:హుజూరాబాద్ ఎన్నికల హీట్ పెరిగింది. వీణవంక మండలం కిష్టంపేటలో ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచార సభలో ఈటల రాజేందర్ మాటల తూటాలను పేల్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. 18న్నర ఏళ్లపాటు అడుగులో అడుగేసి నడిస్తే.. నన్ను మధ్యలో వచ్చారంటున్నారని.. నేనేమైనా సబితా ఇంద్రారెడ్డిలాగా, ఎర్రబెల్లిలాగా మధ్యలో వచ్చానా? అంటూ ప్రశ్నించారు. నాకు ఏ బాధ్యత ఇచ్చినా సమర్థవంతంగా నిర్వహించాను. ఒక్కసారి సద్దితింటేనే తల్చుకుంటారు అలాంటిది.. వేలసార్లు కేసీఆర్‌తో అన్నం తిన్నాను.. (మిగతా 2లో..)




## అఫ్గాన్‌లో ఆటవిక పాలన

### జాతీయ క్రీడాకారిణి తల నరికి హత్య



కాబుల్,అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: అఫ్గాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు తమ ఆటవిక పాలనను కొనసాగిస్తున్నారు. నరమేధం సృష్టిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని వర్గాలు, మహిళా అథ్లెట్లు మరికొందరిని లక్ష్యంగా చేసుకొని హత్యలకు పాల్పడుతున్నారు. మహిళలను క్రీడలు ఆడొద్దని హెచ్చరించిన తాలిబన్లు.. కొద్దిరోజుల క్రితమే అండర్-19 జాతీయ వాలీబాల్ క్రీడాకారిణిని దారుణంగా హత్య చేశారు. ఆమె తల నరికి పాశవికంగా హతమార్చారు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఉదంతాన్ని ఆ జట్టు కోచ్ తాజాగా వెల్లడించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.అఫ్గాన్ అండర్-19 జాతీయ వాలీబాల్ జట్టు కోచ్ సురాయా అఫ్జాలీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమ జట్టులోని క్రీడాకారిణి మహ్జాబిన్ హకీమిని తాలిబన్లు పొట్టనపెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబాన్ని బెదిరించడంతో ఈ విషయాన్ని వారు వెల్లడించలేకపోయారని పేర్కొన్నారు. తాలిబన్ల ఆక్రమణల నేపథ్యంలో జట్టులోని ఇద్దరు క్రీడాకారిణులు మాత్రమే దేశం విడిచి వెళ్లిపోయారని.. మిగతావారికి అది సాధ్యం కాలేదని తెలిపారు. హకీమి కూడా పారిపోయి ఉంటే ప్రాణాలతో బతికి ఉండేదని గద్గద స్వరంతో మాట్లాడారు.అష్రఫ్ ఘనీ ప్రభుత్వం కూలిపోయే ముందువరకు కాబుల్ మున్సిపాలిటీ వాలీబాల్ క్లబ్‌కు మహ్జాబిన్ హకీమి ప్రాతినిధ్యం వహించింది. ఉత్తమ ప్లేయర్‌గానూ గుర్తింపు సంపాదించింది. అయితే అఫ్గాన్‌ను ఆక్రమించుకున్న అనంతరం తాలిబన్లు మహిళా క్రీడాకారులపై దృష్టిసారించారు. ముఖ్యంగా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో మహళా క్రీడాకారిణులను లక్ష్యంగా చేసుకొని వారిని కిరాతకంగా హతమారుస్తున్నారు. (మిగతా 2లో..)












## జమ్మూలో కాల్పులు..

### ఇద్దరు ఉగ్రవాదుల మృతి

జమ్మూ, అక్టోబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: జమ్మూకశ్మీర్‌లో బుధవారం భద్రత సిబ్బందికి, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో భద్రత సిబ్బంది ఇద్దరు ఉగ్రవాదులను కాల్చిచంపారు. కాగా, జమ్మూలోని షోపియన్ జిల్లా ద్రాగడ్ ప్రాంతంలో ఉగ్రవాదులున్నారనే సమాచారంతో భద్రత సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించారు. (మిగతా 2లో..)



# పోలీసుల త్యాగాలను గౌరవిద్దాం

- పోలీసు అమరవీరుల కు జోహార్లు అర్పిద్దాం
- వారి కుటుంబాలు ఆత్మ గౌరవం తో తలెత్తుకుని జీవించేలా ప్రభుత్వం అండగా నిలవాలి
- నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

**( ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కావలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే వ్యక్తులు పోలీసులు. వారికి మనమంతా అండగా ఉండాలి. విధినిర్వాహణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరల త్యాగలను స్మరించు కుంటూ జోహార్లు అర్పిందద్దాం )**

**వెంకట స్వామి కామెర**

మంచిర్యాల బ్యూరో, అక్టోబర్20, ప్రజాపాలన :అక్టోబర్21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిసస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు. విధినిర్వాహణలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు ముందుకు వెళ్తున్నా నేపథ్యంలో అనుకోకుండా జరిగే ప్రమాదాలవల్ల , విద్రోహ శక్తుల పన్నాగాన్ని సేదించే సందర్భంలో నిండు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత... పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

**1959 అక్టోబరు 21న ఎంజరిగింది'**

నేడు పోలీసు అమర వీరులను స్మరించుకునే రోజు. దీనికి మహోన్నత చరిత్ర ఉన్నది. భారత్ –చైనా సరిహద్దులో ఉన్న లడక్‌లోని అక్సాయ్‌చిన్ వద్ద కేంద్రరిజర్వు పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సరిహద్దు రక్షణలో ఉన్నా రు. 1959 అక్టోబరు 21న విపరీతమైన చలిలో పదిమంది సీఆర్ పీఎఫ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనాకు చెందిన సైనికులు భారీ సంఖ్యలో మన దేశ సరిహద్దులోకి చొచ్చుకు వచ్చారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యంతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారతదేశ రక్షణ కోసం పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమై 'అక్టోబరు 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం'గా పాటించాలని తీర్మానించినారు. ఆనా టి నుంచి నేటివరకు దేశవ్యాప్తంగా 'అక్టోబర్ 21న పోలీసు అమ రవీరుల సంస్మరణ దినం'గా పాటిస్తున్నారు.



అమర పోలీ సుల వీర త్యాగాన్ని స్మరించుకుని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళు ర్పిస్తున్నారు.

**ఇరవై నాలుగు గంటల ఉద్యోగం**

పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే! పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే! ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే! దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్ర తలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ప్రజాసేవలో ఉండే వారి నుంచి నీతి, నిజాయితీ, అంకిత భావం, మాన వత్వం, త్యాగం వంటి లక్షణాలను సమాజం ఆశిస్తుంది. ఎంత చేశామన్నది కాదు ఎలా చేశావన్నది ముఖ్యమని సమాజం అంటుంది. ఇరవై నాలుగు గంటలు ప్రజల మధ్య ఉండే పోలీసు నుంచి కూడా ఇటువంటి విలువలనే సమాజం కోరుకుంటుంది.పోలీసుల త్యాగనిరతి అమోఘమైనది. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కావలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే వ్యక్తి పోలీసు . అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. మనిషికి అత్యంత విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. ఇలాంటి త్యాగ ధనులను ఈ సమాజానికి అందించిన కుటుం బాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత.

**త్యాగాలకు తగినంతగా గుర్తింపు లేదు..!**

ప్రభుత్వాల దుర్మార్గపు పోకడలు పోలీసులకు తలనొప్పి తెచ్చి పెడుతుంది. స్వంత ప్రయోజనాలకోసం పలువురు రాజకీయ నాయకులు పోలీసులను వ్యవస్థ లో బానిసలుగా చూస్తున్నారు. దీంతో నిజాయితీ గల పోలీసులు నరక యాతన పడుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. పోలీసులు దేశం కోసం రాష్ట్రం కోసం ప్రజల కోసం వారి విలువైన ప్రాణాలు అర్పించినప్పటికీ ఆ త్యాగాలు తగినంతగా గుర్తింపుకు నోచుకోవడం లేదు.ఏదేమైనా ఈ త్యాగాలను గుర్తించి, ఆ త్యాగమూర్తులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. దేశ సరిహద్దులలో సైనికులు, అంతర్గత శత్రువులతో పోలీసు అసువులు బాస్తున్నారు. ప్రజలు పోలీసు వారి చిన్న చిన్న తప్పులను పరిగణనలోకి తీసుకోకుండా వారి త్యాగాల గురించి ఈ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఒక్క నిమిషం ఆలోచించి గుర్తించినా పోలీసులు సంతోషిస్తారు.పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్నవారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం. ప్రతి పౌరుడు పోలీసు అమరవీరుల కు నివాళులు అర్పించడం భాధ్యత గా గుర్తించాలి. అపుడే పోలీసు అమరవీరుల కు నిజమైన నివాళి.

## అడుగులో అడుగేసి నడిస్తే.. నన్ను మధ్యలో వచ్చారంటున్నారు.. : ఈటల

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడాను.. ఉద్యమ సమయంలో మనల్ని నమ్ముకున్నాడు.. ఇప్పుడు వదిలేసాడు. నేను మీకు చేసిన మేలును మరిచిపోయి తాత్కాలిక ప్రయోజనాల కోసం నన్ను ఓడించే ప్రయత్నం చేస్తారా? అంటూ తనదైన తరహాలో ప్రశ్నించారు. హుజురానగర్, నాగార్జున సాగర్ లాంటి చోట్ల మీరు మోసం చేయవచ్చు.. కానీ హుజురాబాద్‌లో మీకు సాధ్యం కాదంటూ సవాల్ చేశారు. ప్రేమకు లొంగే ఈ ప్రజలు.. అవసరమైతే బరిగీసి కొట్లాడుతారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. వాళ్ల గ్రాఫ్ పెరగడం లేదని.. బ్రహ్మాస్త్రం లాగా ఓటుకు 20 వేలు ఇస్తారట అంటూ టీఆర్ఎస్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతకుముందు.. హుజూరాబాద్ ఉప ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్. జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. 20వేలు తీసుకొని ఓటు మాత్రం బీజేపీకి వేయాలని ఓటర్లను కోరారు. దళిత బంధు పేరుతో పేదోళ్ల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. దళిత బంధు బీసీలు వద్దన్నన్నారని కేసీఆర్ అన్నాడని.. దళిత బంధు పేరుతో పేదోళ్ల మధ్య చిచ్చు పెడుతున్నాడని మండిపడ్డారు. దళిత బంధును తమ పార్టీ ఎప్పుడు వ్యతిరేకించలేదని.. హైదరాబాద్ ఎన్నికల సమయంలో కూడా తన సంతకము ఫోర్జరీ చేసారని ఆరోపించారు. అప్పుడు నిజం తేల్చుకుందాం భాగ్యలక్ష్మి టెంపుల్ కి రమ్మన్నా రాలేదని ఎద్దేవ చేశారు. దళిత బంధు ఇవ్వమని మేము చెప్పామని.. బ్యాంకు ఎకౌంట్ లో వేసిన డబ్బులు తీసుకొనివ్వలేదని మండిపడ్డారు.

## అఫ్గాన్‌లో ఆటవిక పాలన

(మొదటి పేజీ తరువాయి)

దీంతో అనేక మంది మహిళా అథ్లెట్లు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తలదాచుకుంటున్నారు. మరికొందరు దేశం విడిచి పారిపోయారు.

## పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణకు ప్రధాని మోదీ ప్లాన్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ రోజు పెరిగిన ధరలతో ఢిల్లీలో ఒక లీటర్ పెట్రోల్ ధర రూ.106.19 కి చేరగా.. డీజిల్ ధర రూ.94.92 కి పెరిగింది. ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.112.11 కి చేరగా.. డీజిల్ ధర రూ.102.89 కి చేరింది. అయితే.. చమురు ధరలను నియంత్రించేందుకు మోదీ సర్కార్ పలు చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. పెరుగుతున్న ధరలకు చెక్ పెట్టేందుకు ప్రధాని మోదీ చమురు సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిలో భాగంగా దేశంలో తక్కువగా ఉన్న ఇంధన ఉత్పత్తిని పెంచేందుకు కూడా చర్యలు తీసుకోనున్నారు.

## జమ్మూలో కాల్పులు..

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఒక్కసారిగా ఉగ్రవాదులకు, భద్రత సిబ్బందికి మధ్య కాల్పులు సంభవించాయి. గత కొన్ని రోజులుగా టెర్రరిస్ట్‌లు అమాయక వలసకూలీలను టార్గెట్‌గా చేసుకుని కాల్పులు జరుపుతున్నారు. ఈ కాల్పులలో ఇప్పటికే అమాయక కూలీలు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో భయపడిపోయిన కూలీలు ఇప్పటికే జమ్మూ విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డి.ఆర్.డి.వో వినోద్ కుమార్



సారంగాపూర్, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ పోచంపేట్ గ్రామంలోని వైకుంఠ ధామం మరియు ధర్మనాయక్ తండా గ్రామంలో కంపోస్ట్ షెడ్డు తదితర పనులను డిఆర్డిఓ వినోద్ కుమార్ పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల్ సమన్వయ సమితి అధ్యక్షుడు కోల శ్రీనివాస్ సర్పంచులు పల్లికొండ రమేష్ భూక్య సంతోష్ ఏపీవో రాగెల్ల రాజేందర్ సాంకేతిక సహాయకులు శ్రీలత సెక్రటరీ రీనా రాణి కారోబార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



బీరుపూర్ / సారంగాపూర్, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ చిత్రవేణి గూడెం గ్రామ రైతుబంధు సమితి కన్వీనర్ తెరాస కార్యకర్త తొడుగం ముల్క్ కుమారుడు గంగాధర్ (23) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ఎమ్మెల్యే వెంట కేడీసీసీ జిల్లా డైరెక్టర్ రామచందర్ రావు జిల్లా రైతుబంధు సమితి మెంబెర్ కొలుముల రమణ మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ చిక్రం సుగుణ మారుతి ఉప సర్పంచ్ భీం సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండల్ కేంద్రానికి చెందిన పొట్టపేర్ల మల్లేశం తల్లి వెంకట్ రాజవ్వ మరణించగా వారిని పరామర్శించి గ్రామ మాజీ సర్పంచ్ ఆశాల జయ మామ మల్లయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ గుర్రాల రాజేందర్ రెడ్డి ఉప సర్పంచ్ ఏలూరి గంగా రెడ్డి మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి చుక్క అంజి కాలగిరి గంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కాలగిరి నరేష్ యూత్ అద్యక్షులు కిషోర్ వార్డు సభ్యులు నర్సయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌కు దళిత బంధు సెగ

### హుజురాబాద్ లో బెడిసి కొట్టిన కేసీఆర్ వ్యూహం
### తిరుగుబాహుట ఎగరేసిన దళితులు, కేసీఆర్ శవయాత్ర



కేసీఆర్ శవయాత్ర చేస్తున్న దళితులు

హుజూరాబాద్, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: హుజూరాబాద్ ఉప ఎన్నిక వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. దళిత బంధు పథకంతో ప్రత్యర్థులను మట్టికరిపించిన ఆనందం గులాబీ బాస్‌కి ఎక్కువ కాలం నిలవడం లేదు. దళిత బంధు పథకం కింద ఎంపిక చేసి నిధులు విడుదల చేయకపోవడం.. ఈలోపే ఎన్నికల కమిషన్ దళిత బంధు పథకం అమలును నిలిపివేయడంతో దళితుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నియోజకవర్గంలోని ఇల్లంతకుంట, జమ్మికుంట మండలాలకు చెందిన దళితులు తిరుగుబాటు బావుటా ఎగరేశారు. కేసీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం శవయాత్ర చేయడం సంచలనంగా మారింది. జమ్మికుంట మండలంలోని కొరపల్లి, ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామాల్లో దళిత బంధు ఇవ్వకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యకం చేస్తూ దళితులు రోడ్డెక్కారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి శవయాత్ర నిర్వహించారు. పాడె మోసుకొచ్చి నడిరోడ్డుపై కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దళిత బంధు ఇవ్వకుండా ఈటల రాజేందర్‌పై నిందలు మోపుతున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బంధు పేరుతో మరోసారి కేసీఆర్ మోసం చేశారని ఆవేదన చెందారు. దళిత బంధు అని చెప్పి పాస్‌బుక్కులు ఇచ్చారని.. వాటిని ఏం చేసుకోవాలని దళిత మహిళలు ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీలనూ కేసీఆర్ నెరవేర్చలేదని.. డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి హామీలు గాలికొదిలేశాడని మండిపడ్డారు. ఇప్పుడు ముఖం చూపించుకోలేక దళిత బంధు పేరుతో మరోసారి ముందుకొ చ్చాడని విమర్శించారు. ఇచ్చేవాడైతే ఈ దొంగ మాటలు.. లంగ మాటలు ఎందుకంటూ పరుష పదజాలంతో దూషించారు. ఎన్నికలలోపే దళిత బంధు పైసలివ్వాలని డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి.. కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం గమనార్హం.

## న్యాయ సేవలు ప్రతి ఒక్కరికి అందాలి

**రెండవ అదనపు జిల్లా జడ్జి డి. వెంకటేష్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్20, ప్రజాపాలన : న్యాయ సేవలు ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ముండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, రెండవ అదనపు జిల్లా జడ్జి డి.వెంకటేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెండవ అదనపు కోర్టు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయిలోకి న్యాయ వ్యవస్థ సేవలను తీసుకెళ్లి సమ సమాజ స్థాపనకు కోర్టులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకుగాను 45 రోజులు న్యాయ విజ్ఞాన సదస్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రజలకు ఉచిత న్యాయ సహాయం గురించి విద్య, వైద్య, ఆస్థి వృద్ధుల సమస్యలు, ఫించన్లు, భవన నిర్మాణికుల సమస్యలపై న్యాయప రమైన అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు .ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే న్యాయం పొందడానికి గానీ,చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్ప దకుండా ఉండటానికి గాని అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా నిరుపేదలైన బాధితులకు న్యాయసేవా ధికార సంస్థ (న్యాయ స్తానం) ఎలాంటి రుసుము లేకుండా న్యాయవాదిని నియమిస్తుందని , తద్వారా వారు ఉచితంగా న్యాయం పొందేందుకు అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. రాజీ కుదిరించుకున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయడం కోసం మూడు మాసాల కు ఒకమారు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారాలు చూపించడం జరుగు తుందన్నారు.

## లఖీంపూర్ ఘటనపై సుప్రీంకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ సాల్వే తెలిపారు.ఘటనకు సంబంధించిన దర్యాప్తు నివేదికను సీల్డుకవర్‌లో ధర్మాసనం ముందు ఉంచామని హరిష్ సాల్వే తెలిపారు. మరికొన్ని వీడియోలున్నాయని, అవి దర్యాప్తునకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్.. నివేదికను సీల్డుకవర్‌లో ఇవ్వాలని తాము కోరలేదని స్పష్టం చేశారు. నిన్న రాత్రి 1 గంట వరకు ఎలాంటి నివేదిక అందలేదని సుప్రీంకోర్టు జస్టిస్ రమణ తెలిపారు. కాగా, తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదావేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

## భారత సరిహద్దు వెంట 100 రాకెట్లు లాంఛర్లు మోహరించిన చైనా



న్యూఢిల్లీ,అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:సరిహద్దులో చైనా మరోసారి కవ్వింపు చర్యలు దిగుతోందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. తాజాగా భారత సరిహద్దు వెంబడి 100 అత్యాధునిక దీర్ఘశ్రేణి రాకెట్ లాంఛర్లను చైనా మోహరించింది. ఈ విషయాన్ని చైనా సైనిక వర్గాలు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వద్ద ధ్రువీకరించాయి. ఇటీవల ఇరు దేశాల మధ్య జరిగిన వివాదంపై 13వ విడత సైనిక కమాండర్ల స్థాయి చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దులో భారతీయ ఆయుధాలను తరలిస్తోందనే అనుమానాలు వస్తున్నాయి. అయితే తమ జవాన్లు అతిశీతల వాతావరణానికి అలవాడు పడాలనే కారణంతో ఇలా చేస్తున్నట్లు చైనా చెప్పుకురావడం గమనార్హం. ఇక భారత్ కూడా సరిహద్దుపై దృష్టి సారించింది. భారీ సంఖ్యలో రాడార్లు, సెన్సార్లు, కెమెరాలు, మోషన్ డిటెక్టర్లను భారత్ ఏర్పాటు చేసింది. అంతేకాదు, ఉపగ్రహాల నుంచి సేకరించిన చిత్రాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటోంది. దీంతో ఎల్ఏసీ, చైనా భూభాగంలో పీఎల్ఏ కదలికలను స్పష్టంగా తెలుసుకోవచ్చు. అత్యంత కీలకమైన సాఫ్ట్‌వేర్‌ను భారత్ అభివృద్ధి చేసింది. కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే ఈ సాఫ్ట్‌వేర్ చైనా సైనికులను గుర్తించగలదు. చాలా కాలంగా సరిహద్దుల్లో చైనా సైనికుల కదలికలు చిత్రీకరించిన వీడియోల డేటాబేస్ వాడి దీనిని అభివృద్ధి చేశారు.

## ఇబ్రహీంపట్నం ఆరెకటిక మండల అధ్యక్షుడిగా కాంటేకార్ బాలాజీ



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఆరెకటిక లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆరెకటిక సంఘం జాతీయ అధ్యక్షుడు డబ్బీకార్ శ్రీనివాస్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండల కేంద్రంలోని దండేటికార్ శర్పంజీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన కార్యక్రమానికి దండేకర్ రవి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డబ్బీకార్ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల ఆరెకటిక మండల అధ్యక్షునిగా ఎన్నికైన కాంటేకార్ బాలాజీ మాట్లాడుతూ ఆరెకటిక లు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా రాణించాలంటే ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ఆరెకటిక లను బి సి డి లో నుండి బి సి ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరెకటిక సోదరులు దుర్భర జీవితాలను గడుపుతున్నారని వృత్తి చేసే వారికి భద్రత లేదని ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరెకటిక సంఘం అభివృద్ధికి నాశాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. సంఘం జాతీయ అధ్యక్షుడు డబ్బీకార్ శ్రీనివాస్, కుల పెద్దలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆజాది కా అమృత్ మహోత్సవాలు




మధిర అక్టోబ20 ప్రజాపాలన ప్రతినిధి : మధిర కోర్టు ఆవరణలో మధిర కోర్టు న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ డిధీరజ్ కుమార్ వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన మరియు అవగాహన కార్యక్రమం పుస్తక ప్రదర్శన జరిగింది .ఈ సందర్భంగా న్యాయమూర్తి . . శ్రీ డిధీరజ్ కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలు ,పేదలు ,వృద్ధులు మహిళలు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా వారికి లభించే న్యాయ సేవలని ఉపయోగించుకోవాలని , న్యాయస్థానం ముందు పేద, స్థానిక ధనిక తారతమ్యాలు లేవని న్యాయమూర్తి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భైరవభట్ల శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, %చీ%. జనార్దన్ రావు, %ణ%. జగన్ మోహన్ రావు ,%ణ% సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు స్మార్ట్ టీవీ ఇన్వెటర్ అందజేత




మేడిపల్లి, అక్టోబర్20 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 25వ డివిజన్లోని మేడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో చుబ్బ్ సంస్థ వారు ఉచితంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 14 కంప్యూటర్లు,స్మార్ట్ టీవీ,ఇన్వెటర్ మరియు సీసీ టీవీలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ డిజిటల్ లాబ్ ను చుబ్బ్ ఇండియా సంస్థ సిఈవో మోహన్ నారాయణస్వామి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమారుగౌడ్, స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, చుబ్బు సంస్థ సత్యప్రకాశ్, నిర్మాణ్ ఆర్గనైజర్ మయూర్ ,మౌనిక ,అబ్దుల్, డీఈవో సత్య సూర్యప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ,25వ డివిజన్ ప్రెసిడెంట్ బోటుమంచి సునీల్ ,ప్రధాన కార్యదర్శి జెట్ట చంద్రశేఖర్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు అందించిన చుబ్బ్ సంస్థ వారికి మా తరుపున, మా కార్పొరేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతూ,ఇట్టి అవకాశాన్నివిద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగపరచుకోవలని సూచించారు.అదే విధంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ తరగతులు చెప్పడానికి టీచర్ రాంగోపాల్ ను సంస్థ వారు ప్రత్యేకంగా నియమించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం మధిర బిజెపి నాయకులు



మధిర అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి : మధిర బిజెపి నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని బూటకమని ప్రభుత్వం చేస్తున్న పనుల్లో ఎన్ని ఆటంకాలు కమిషన్ల కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వాన్ని అన్నారుఏడు ఏళ్లలో ప్రతి ఎన్నికకు ముందు దళితులకు హామీలు ఇవ్వటం ఎన్నికలు అయిపోగానే వాటి ఊసే ఎత్తకపోవటం అలవాటుగా చేసుకున్న ముఖ్యమంత్రి దళిత ముఖ్యమంత్రి అన్నావు, మూడు ఎకరాల భూమి అన్నావు, డబ్బల్ బెడ్ రూమ్ లు అన్నవు, ఇవన్నీ ఇవ్వక పొగ నేనెప్పుడూ అనలేదు అని సభ లో అబద్ధాలు చెప్పే మీకు, మీ పార్టీకీ ఈరోజు దళిత బందు అగినందుకు, లోలోన అనందపడుతు పైకి మాత్రం మొసలి కన్నీరు కారుస్తూ, బీజేపి ఆపింది అనీ మా పార్టీ పైనా నిందలు వేసి హుజూరాబాద్ ఎన్నికల్లో గెలవాలి అనే మీ కపట ప్రేమ లు ఈ రోజు మొత్తం తెలంగాణ సమాజం గుర్తిస్తుంది,ప్రతి ఎన్నికల్లో మీ పార్టీకీ గోరి కడుతానికి దళితులు మొత్తం ఎదురు చూస్తున్నారు,దళిత బందు ప్రారంభించి నెలలు గడుస్తున్న ఎంతమందికి 10 లక్షలు ఇచ్చారు,ఎలక్షన్ కమిషన్, దళిత బందు ఆపుతుంది అనీ మీకు ముందే తెలిసి వాటిపైన సమీక్షల పేరుతో దళితులను మోసం చేస్తూ 250కోట్లు కేటాయిస్తున్నట్లు మీడియా లో ప్రచారం చేస్తూ దళితులను ప్రజలను మోసం చెయ్యాలనే మీ నీచపు ఆలోచనలు బయటపడతాయని బిజెపి పై నిందలు వేసే ప్రయత్నం మానుకోవాలని బిజెపి పార్టీ పక్షాన ఖ%శీ%డిస్తున్నాము. బిజెపి పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి దళితబంధు ను కొనసాగించాలని కోరితే దానికి ప్రజలను తప్పుదారి పట్టిస్తు దాన్ని తెరాస పార్టీ ఓటు బ్యాంకు గా మలుచుకోవాలని దురుద్దేసెంతో బిజెపి పై నిందలు వేస్తున్నారు బిజెపి ఎప్పుడు ఎక్కడ కూడా దళితబందు ను ఆపాలని అనలేదు ఇప్పటికి దళితబంధును రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరికి అమలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు,మధిర పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,సీనియర్ బిజెపి నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కోనా నరసింహరావు, బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ,బొడ్డు మాదవసాయి,గౌసుద్దీన్, పాల్గొన్నారు.

# ఖబడ్దార్ యాదయ్య



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ లి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జ్ బోసు పల్లి ప్రతాప్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు బచ్చి గల రమేష్ ,మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తూల్ల నరసింహ గౌడ్ ,ఇబ్రహీంపట్నం మండల ఎస్ సి మోర్చా అధ్యక్షులు ఈర్లపల్లి బాబు గార్లతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో బోసు పల్లి ప్రతాప్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జోలికి వస్తే చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాల యాదయ్య ఖబడ్దార్ అని శాసనసభలో దళితుల సమస్యల మీద ఎన్నడు మాట్లాడిన దాఖలాలు లేని యాదయ్య ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వాన్ని ఒక్కసారి కూడా నిలదీయలేని అసమర్థులు కాలే యాదయ్య . మీరు వెంటనే రాజీనామా చేసి నీ నియోజకవర్గంలో దళిత బందుకు సహకరించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. హుజురాబాద్ లో ఈటెల రాజీనామ తోటే అనేక పథకాలతో పాటు దళిత బందును కూడా వచ్చింది ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించారు, బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. ఈటెల స్వతహాగా రాజీనామా చేసి నియోజకవర్గ అభివృద్ధికి కారకుడయ్యాడు. మీరు కూడా రాజీనామా చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. నిన్న కాక మొన్న రాష్ట్రంలో నాలుగు మండలాల్లో దళిత బంధు నిధులు మంజూరు అయ్యాయి. మీకు దమ్ము ధైర్యం ఉంటే ఎస్సీ నియోజకవర్గం అయినా చేవెళ్లలో దళిత బంధు అమలు చేయించు కెసిఆర్ కుటుంబం లో లాగా నీ కుటుంబం లో కూడా ఐదు ఉద్యోగాలు ఉన్నాయి. నీ కుటుంబం బాగుపడితే దళిత కుటుంబాలు మొత్తం బాగుపడ్డట్టా జిల్లాలో పట్నం మహేందర్ రెడ్డి కుటుంబం కాలే యాదయ్య కుటుంబం ఉద్యమ సమయంలో ఎక్కడ కూడా ఉద్యమాలు చేసిన దాఖలాలు లేవు. కాలే యాదయ్య ఖబడ్దార్ బీజేపీ గురించి మాట్లాడేటప్పుడు ఇకనైనా ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

## మహర్షి వాల్మీకి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

**వికారాబాద్ శాసన సభ్యులు మెతుకు ఆనంద్**




వికారాబాద్ బ్యూరో 20 అక్టోబర్ ప్రజాపాలన : మహర్షి వాల్మీకి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో వాల్మికి జయంతి సందర్భంగా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వికారాబాద్ శాసన సభ్యులు మెతుకు ఆనంద్ తో పాటు బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ లతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని రచించిన వారు శ్రీ వాల్మికి మహర్షి అని తెలిపారు. కుటుంబ పోషణ కోసం వేటగాడుగా ఉన్న వాల్మికి దొంగగా మారి దారి దోపిడిలు చేశారని, ఆ తరువాత నారద మహాముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారని తెలిపారు. ధ్యానం నుంచి బయటికి వచ్చాక ఎలాంటి అభ్యాసం , శిక్షణ లేకుండానే, వాల్మికి తన దివ్య జ్ఞానంతో రామాయణ మహా కావ్యాన్ని రచించారని తెలిపారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించి , చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వాల్మికి అని అన్నారు. వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ, కృషి ఉంటే మనుషులు ఋషులౌతారని, వాల్మీకి మహర్షి చరిత్ర నిలువెత్తు నిదర్శనమని అన్నారు. మనిషిలో మార్పు వస్తే మహారుషి కాగలరని, నిరూపించి చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోయిన వ్యక్తి వాల్మీకి అని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, బిసి సంఘం, వాల్మీకి సంఘం సభ్యులు ప్రసంగించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని పుష్పలత, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వాల్మికి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి కేంద్ర తెదేపా కార్యాలయాలపై వైసిపి ముష్కరుల దాడి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ రాజకీయాల్లో కొత్త సంస్కృతి మొదలైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో రాజకీయపార్టీల కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయి. సీఎం జగన్‌ను తెదేపా నేతలు విమర్శించడాన్ని నిరసిస్తూ వైకాపా శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో తెదేపా కార్యాలయాలు, నేతల నివాసాలపై దాడులకు తెగబడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈదాడిలో కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసమయ్యాయి. కార్యాలయం వద్ద నిలిపిఉంచిన వాహనాలపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేశారు. దీంతో కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడి సమయంలో తెదేపా కార్యాలయంలో ఉన్న కెమెరా మెన్ బద్రీకి తీవ్రగాయాలయ్యాయి. దీంతో వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడిని నిరసిస్తూ తెలంగాణ లో టిడిపి ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జల మోని రవీందర్ ఖండించారు. ఈ సందర్భంగా జలమోని రవీందర్ మాట్లాడుతూ టిడిపి కార్యాలయాలు, నేతల ఇళ్లపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి జనరల్ మేనేజర్ కు వినతి



బాలాపూర్:అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి : వెంకటాద్రి నివాస్ నుండి కమ్మగూడ వరకు మెయిన్ వాటర్ పైప్ లైన్ వేయలిని స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27 డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీ మెయిన్వాటర్ పైప్ లైన్ అర్ధంతరంగా ముగిసిన సందర్భంగా జనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... మునుపు మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజ్ నుండివెంకటాద్రి నివాస్ వరకు మెయిన్ వాటర్ పైప్ లైన్ కొన్ని అనివార్య కారణాలవల్ల ఆగిపోయిన విషయం తెలిసినదే, ఇప్పుడు పరిస్థితులు అనుకూలంగా ఉండటం వలన వెంకటాద్రి నివాస్ కాలిని నుండి కమ్మగూడ వరకు మెయిన్ వాటర్ పైప్ లైన్ వేయవలసినదిగా కోరారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల వల్ల కాలనీలో బోర్లు చెడిపోయవి, ప్రజలు తీవ్ర నీటికి ఇబ్బందులతో కూడిన కష్టాలను ఎదుర్కొంటున్నారు. కాలనీలో చిన్న సబ్ లైన్లు ఉన్నందున మెయిన్ వాటర్ పైప్ లైన్ అతి తొందరలో వేసి కాలనీ లో ఉన్నటువంటి చిన్న సబ్ లైన్లు కు కలిపినట్లయితే ప్రజలకు నీటి సమస్య తీర్చవచ్చు. హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ సత్వరమే మెయిన్ వాటర్ పైప్ లైన్ కు సంబంధించిన అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాల్సిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.






## విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన భువనగిరి రోటరీ క్లబ్




యాదాద్రి జిల్లా అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ చైర్మన్ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, న్యూ రోటరీ క్లబ్స్ తెలంగాణ రీజియన్ వారి పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. భువనగిరి హన్మాన్ వాడ నివాసితుడు పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి అయిన చిరంజీవి టేకుల సుభాష్ రెడ్డి తండ్రి జయపాల్ రెడ్డికి పై చదువుల నిమిత్తం పదిహేను వేల రూపాయలను నగతు రూపంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విరాళంగా వారి తాత ద్వారా అందజేశారు. రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఎంతో మందికి రోటరీ క్లబ్ అండగా నిలిచింది. అనేక విధాలుగా క్లబ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నర్ శెట్టి బాలయ్య యాదవ్, అధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి, కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎంపల్ల వెంకట్ రెడ్డి, చిల్కురి వెంకట్ రెడ్డి,టేకుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 21, అక్టోబరు 2021

## 'క్షమాభిక్షపై సావర్కర్ సలహాదారుడు గాంధీజీ'

"సావర్కర్‌జీ ని విడుదల చేయాలని మహాత్మా గాంధీ విజ్ఞప్తి చేశారు." అని రక్షణ మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నట్లుగా, సావర్కర్ విడుదల కోసం గాంధీజీ కోరినట్లు ఆ వ్యాసంలో ఎక్కడా లేదు. 'ప్రజా భద్రతకు' లేదా 'దేశానికి ప్రమాదం లేనందున' ప్రభుత్వం వారిని విడుదల చేయకపోవడాన్ని గాంధీజీ ప్రశ్నించారు. అంతేకానీ బ్రిటీష్ వారికి ఆయన విజ్ఞప్తి చేయలేదు. లేదా రక్షణ మంత్రి చెప్పినట్లుగా తన వ్యాసంలో ఎక్కడా గాంధీజీ ప్రస్తావించలేదు. మనం శాంతియుతంగా స్వాతంత్ర్యం కోసం ఉద్యమం చేస్తున్నట్లుగానే ఆయన చేస్తున్నారని గాంధీజీ అన్నట్లు రక్షణ మంత్రి పేర్కొన్నారు. కానీ దీనికి విరుద్ధంగా, సావర్కర్ సోదరులు స్వాతంత్ర్యం కావాలని కోరుకోవడం లేదు. వారు సంస్కరణల చట్టం కింద పని చేయాలని కోరుకుంటున్నారని గాంధీజీ నొక్కి చెప్పారు. 'సావర్కర్‌కి వ్యతిరేకంగా చాలా తప్పుడు ప్రచారం సాగింద'ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించినట్లు ఈ నెల 13వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. "బ్రిటీష్ ప్రభుత్వానికి ఆయన అనేకసార్లు క్షమాభిక్ష పిటిషన్లు పెట్టుకున్నారని పదే పదే పేర్కొంది. కానీ అసలు వాస్తవం ఏమంటే, తనను విడుదల చేయాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్లు దాఖలు చేయలేదు. సాధారణంగా క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేసే హక్కు ఖైదీకి వుంటుంది. మీరు క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేయండి అని మహాత్మాగాంధీ ఆయన్ని కోరారు. గాంధీ సూచన మేరకు సావర్కర్ క్షమాభిక్ష పిటిషన్ వేశారు. సావర్కర్‌జీని విడుదల చేయాలని మహాత్మా గాంధీ కోరారు. స్వాతంత్ర్యం కోసం మనం శాంతియుతంగా పోరాటం చేస్తున్నట్లుగానే సావర్కర్ కూడా చేస్తున్నారు." అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. "మీకు అభిప్రాయ భేదాలు వుండవచ్చు గాక, కానీ ఆయన్ని అనుచితంగా చూడడం సరికాదు. దేశానికి ఆయన చేసిన సేవలను తక్కువ చేసి చూపడం సహించబోమని" అన్నారు. (ఇక్కడ బెదిరింపును గమనించాలి. గాడ్సేకి గుడులు కట్టడం, ఆయన్ని ఒక హీరోలా ఆరాధించడాన్ని సహించగలరు, కానీ సావర్కర్‌ను విమర్శిస్తే సహించలేరు !)

అసలు వాస్తవాలేంటి ?

వి.డి.సావర్కర్, గణేష్ సావర్కర్‌ల సోదరుడు ఎన్.డి సావర్కర్ గాంధీజీకి రాసిన లేఖ, గాంధీజీ ఇచ్చిన సమాధానం, 'యంగ్ ఇండియా'లో గాంధీజీ రాసిన వ్యాసం...ఇలా 1920వ సంవత్సరానికి సంబంధించిన పత్రాల ఆధారంగా రాజ్‌నాథ్ సింగ్ స్టేట్‌మెంట్ వుంది. రాజ్‌నాథ్ సింగ్ చేసిన వాదనలతో వాస్తవాలు కొంత భిన్నంగా వున్నాయి. సావర్కర్ దోషిగా నిర్ధారించబడిన మొదటి ఆరు మాసాల లోపే, అంటే వాస్తవానికి 9 సంవత్సరాలు ముందుగా 1911 లోనే వినాయక్ దామోదర్ సావర్కర్ మొదటి క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతి సంవత్సరాల్లో వరుసగా పలు పిటిషన్లు పెట్టుకున్నారు. 1913లో అండమాన్ జైలును హోం మెంబర్ సర్ రిజినాల్డ్ క్రాడాక్ సందర్శించినపుడు తనను విడుదల చేయాలని కోరుతూ సావర్కర్ వ్యక్తిగతంగా పిటిషన్ పెట్టుకున్నారు. బ్రిటీష్ ప్రభుత్వానికి విశ్వాసపాత్రంగా వుంటానని కూడా చెప్పారు. ఆ పిటిషన్‌లో నుండి కొన్ని వాక్యాలు : "ప్రభుత్వం వారి బహుళ ప్రయోజనాలతో, దయతో నన్ను విడుదల చేస్తే, రాజ్యాంగ పురోగతికి, ఆంగ్లేయుల ప్రభుత్వానికి విధేయుడిగా వుండగలనని బలంగా చెబుతున్నాను. వారు ఇష్టపడే ఏ హోదాలోనైనా పని చేయడానికి సిద్ధంగా వున్నాను. ఎందుకంటే నాలో వచ్చే మార్పు అనేది నా మనస్సాక్షికి అనుగుణంగానే వుంటుంది కాబట్టి భవిష్యత్తులో నా ప్రవర్తన కూడా అలానే వుండగలదని ఆశిస్తున్నాను. శక్తివంతుడు మాత్రమే దయతో ప్రవర్తించగలడు, తప్పిపోయిన కొడుకు తల్లిదండ్రుల దగ్గరకు తప్ప మరెవరి దగ్గరకెళ్ళగలడు?" పైగా, తమని గనక విడుదల చేస్తే సైన్యంలో చేరి బ్రిటీష్ సామ్రాజ్యానికి సేవ చేస్తామని, సంస్కరణల బిల్లును ఆమోదించిన తర్వాత, ఆ చట్టం విజయవంతం కావడానికి ప్రయత్నిస్తామని, శాంతి భద్రతల యంత్రాంగానికి కట్టుబడి వుంటామని సావర్కర్, ఆయన సోదరుడు 1915లో ఒకసారి, 1918లో మరోసారి ప్రభుత్వానికి పిటిషన్లు పెట్టుకున్నారని సావర్కర్ మద్దతుదారుడు జి.ఎస్.ఖొపార్డె 1920 మార్చి 22న ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చెప్పారు. దానికి హోం మెంబర్ సర్ విలియం విన్సెంట్ సమాధానమిస్తూ, వినాయక్ దామోదర్ సావర్కర్ నుండి రెండు పిటిషన్లు అందాయి. ఒక పిటిషన్ 1914లో, రెండోది 1917లో పోర్ట్‌బ్లెయిర్ సూపరింటెండెంట్ ద్వారా అందాయని ధృవీకరించారు. ఏ హోదాలోనైనా పని చేస్తూ యుద్ధ సమయంలో ప్రభుత్వానికి సేవలందిస్తానని సావర్కర్ ప్రతిపాదించారు. రాజకీయ ఖైదీలందరికీ సార్వత్రిక క్షమాభిక్ష ప్రసాదించాల్సిందిగా కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. రెండో పిటిషన్‌లో ఈ ప్రతిపాదన మాత్రమే వుంది. ఆ రకంగా, గాంధీజీ నుండి ఎలాంటి సూచన, సలహాలు లేకుండానే 1911, 1920 మధ్య సావర్కర్ అనేక పిటిషన్లు పెట్టుకున్నారని, బ్రిటీష్ ప్రభుత్వానికి విశ్వాసపాత్రుడిగా వుంటానని, అవసరమైతే ఏ హోదాలోనైనా పని చేయడానికి కూడా సుముఖంగా వున్నానని చెప్పినట్లు చాలా స్పష్టంగా అర్ధమవుతోంది. అందువల్ల సావర్కర్ తనంత తానుగా క్షమాభిక్ష పిటిషన్లు పెట్టుకోలేదని, గాంధీజీ సలహా మీదనే పెట్టారంటూ రక్షణ మంత్రి చేసిన ప్రకటన వాస్తవ చారిత్రక రికార్డుల ప్రకారం సరికాదని తెలుస్తోంది. అటువంటపుడు గాంధీజీ అసలు కథ లోకి ఎలా ప్రవేశించారు? 1920 లోనే, జైల్లో వున్న ఇరువురు సావర్కర్ సోదరుల చిన్న తమ్ముడైన ఎన్.డి.సావర్కర్...గాంధీజీ సలహా కోరుతూ లేఖ రాశారు. బ్రిటీష్ వారు ప్రకటించిన రాయల్ ప్రొక్లెమేషన్ ఆఫ్ క్లెమెన్సీ కింద విడుదలయ్యే ఖైదీల జాబితాలో తన సోదరుల పేర్లు లేకపోవడం చూసి ఎన్.డి.సావర్కర్ గాంధిజీని సంప్రదించారు. గాంధీజీ సమాధానమిస్తూ సలహా ఇవ్వడం కష్టమన్నారు. అయితే, అతను పిటిషన్‌ను క్లుప్తీకరించవచ్చని సూచించారు. దీనికి తోడు, 1920 మే 26న ఆయన 'సావర్కర్ బ్రదర్స్' శీర్షికతో 'యంగ్ ఇండియా'లో ఒక వ్యాసం కూడా రాశారు. రాయల్ ప్రొక్లెమేషన్ ఆఫ్ క్లెమెన్సీని గాంధీజీ ప్రస్తావిస్తూ, అనేకమంది రాజకీయ ఖైదీలు విడుదలవుతుండగా, సావర్కర్ సోదరులు విడుదల కాలేదని చెప్పారు. "ఇరువురు సోదరులు తమ రాజకీయ అభిప్రాయాలను వెలిబుచ్చారు. తమకెలాంటి విప్లవాత్మక ఆలోచనలు లేవని ఇరువురూ చెప్పారు. ఒకవేళ తమని విడుదల చేస్తే, సంస్కరణల చట్టం (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ఆఫ్ 1919) కింద పని చేయడానికి సిద్ధంగా వున్నామ"ని కూడా చెప్పారని గాంధిజీ పేర్కొన్నారు. "బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందాలన్న ఆకాంక్ష కూడా తమకు లేదని వారు స్పష్టంగా చెప్పారు. ఇందుకు విరుద్ధంగా, బ్రిటీష్ వారితో కలిసి భారతదేశ గమ్యాన్ని రూపొందించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు." "సావర్కర్‌జీ ని విడుదల చేయాలని మహాత్మా గాంధీ విజ్ఞప్తి చేశారు." అని రక్షణ మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నట్లుగా, సావర్కర్ విడుదల కోసం గాంధీజీ కోరినట్లు ఆ వ్యాసంలో ఎక్కడా లేదు. 'ప్రజా భద్రతకు' లేదా 'దేశానికి ప్రమాదం లేనందున' ప్రభుత్వం వారిని విడుదల చేయకపోవడాన్ని గాంధీజీ ప్రశ్నించారు. అంతేకానీ బ్రిటీష్ వారికి ఆయన విజ్ఞప్తి చేయలేదు. లేదా రక్షణ మంత్రి చెప్పినట్లుగా తన వ్యాసంలో ఎక్కడా గాంధీజీ ప్రస్తావించలేదు. మనం శాంతియుతంగా స్వాతంత్ర్యం కోసం ఉద్యమం చేస్తున్నట్లుగానే ఆయన చేస్తున్నారని గాంధీజీ అన్నట్లు రక్షణ మంత్రి పేర్కొన్నారు. కానీ దీనికి విరుద్ధంగా, సావర్కర్ సోదరులు స్వాతంత్ర్యం కావాలని కోరుకోవడం లేదు. వారు సంస్కరణల చట్టం కింద పని చేయాలని కోరుకుంటున్నారని గాంధీజీ నొక్కి చెప్పారు. ఈ మొత్తం అధ్యాయంలో వింతైన వ్యంగ్యం వుంది. సావర్కర్ జాతీయాభిమానాన్ని స్పష్టంగా చెప్పేందుకు మహాత్మా గాంధీని రంగం లోకి తీసుకువచ్చారు. అది కూడా ఇటువంటి సంకుచితమైన ప్రాతిపదికలపై! గాంధీజీ, సావర్కర్ ఇరువురూ సన్నిహితమైన సంబంధాలను కలిగివున్నారనే భావనను ప్రజల్లో కలిగించేందుకు చేసిన ప్రయత్నమే ఇది.

## భారతదేశంలో నిరుద్యోగం - అంచనా వేయడమెలా ?

పని చేయగల శక్తి, అవసరం ఉన్నవారిలో తలా ఒక్కరికీ లభిస్తున్న పని తగ్గిపోతుంటే అప్పుడు నిరుద్యోగం పెరుగుతున్నట్టు నిర్ధారణకు రావాలి. ఒక కార్మికుడికి ఒక గంట పని చేసినందుకు లభించే జీతంలో మార్పు లేకపోవచ్చు. ఐతే అతగాడికి ఎన్ని గంటలపాటు పని లభించిందన్న విషయంలో మార్పు ఉంది. గతంలోకన్నా తక్కువ గంటలు పని దొరికినప్పుడు అతని ఆదాయం తగ్గిపోతుంది. ఒకవేళ అతనికి గతంలోకన్నా ఎక్కువ గంటలపాటు పని దొరికితే అతని ఆదాయం పెరుగుతుంది. అందుచేత కార్మికుల తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయా, లేక తరుగుతున్నాయా అన్నదానిని బట్టి నిరుద్యోగం తగ్గుతున్నదీ, లేక పెరుగుతున్నదీ నిర్ధారించవచ్చు. ఉద్యోగావకాశాలు తగ్గిపోయినప్పుడు సంపన్న దేశాలలో ఎక్కువమంది ఉద్యోగులను పనుల నుండి తొలగిస్తారు. కాని భారతదేశంలో ఆ విధంగా కాక, దాదాపు ఉద్యోగులందరికీ పని దినాలు తగ్గిపోతాయి. మన దేశంలో చాలా తక్కువ శాతం ఉద్యోగులు, కార్మికులు పూర్తికాలం పనుల్లో (ఫుల్‌టైం) ఉన్నారు. తక్కినవారిలో రైతులు, దుకాణాల యజమానులు వంటివారు స్వయంగా ఉపాధి కల్పించుకున్నవారి కోవలోకి వస్తారు. వాళ్ళు, వారి కుటుంబ సభ్యులు ఆ పనిలో భాగం పంచుకుంటారు. ఇక క్యాజువల్ వర్కర్లు ఉన్నారు. వారికి కొన్ని రోజులు పని ఉంటే మరికొన్ని రోజులలో పని ఉండదు. అన్ని రోజులూ పని ఉండేవారి సంఖ్య తగ్గిపోయి, కొద్దిరోజులు మాత్రమే పని ఉండేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అసలు చేయడానికి ఉన్న పని ఎంత, ఆ పనిని చేయడానికి ఎంతమంది ఉద్యోగులు అవసరం అన్న ప్రాతిపదికే లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో నిరుద్యోగాన్ని అంచనా ఏవిధంగా వేయాలి?

ఈ సమస్య ఉన్న కారణంగానే మన దేశంలో అధికారులు చాలా కాలంనుంచీ నిరుద్యోగాన్ని అంచనా కట్టడానికి ఒక కొలబద్దనుగాక పలు కొలబద్దలను ఎంచుకున్నారు. వాటన్నింటి జోలికీ ఇప్పుడు పోవాల్సిన అవసరం లేదు. కాని వాటిలో ఏ ఒక్కదానిని తీసుకుని పరిశీలించినా, ఆ విధమైన కొలబద్దలన్నింటితోనూ ఉన్న సమస్యలు ఏమిటన్నది తెలిసిపోతుంది. దీనిని వివరించడం కోసం "ఈ వారం ఉపాధి స్థితి" అన్న కొలబద్దను తీసుకుందాం. పనికోసం ప్రయత్నిస్తున్న ఒకానొక వ్యక్తికి గడిచిన వారంలో ఏదైనా ఆదాయం లభించే పని కనీసం ఒక గంటసేపు అయినా దొరకకపోతే అప్పుడు అతను "ఈ వారం ఉపాధి స్థితి" కొలబద్ద ప్రకారం నిరుద్యోగిగా పరిగణించబడతాడు. ఒకవేళ గతవారంలో ఒక గంట పని దొరికివుంటే ఈ వారం అతను ఉద్యోగిగా పరిగణించబడతాడు. గడిచిన వారంలో ఒకానొక వ్యక్తికి నాలుగు గంటలపాటు పని దొరికిందనుకుందాం. ప్రభుత్వ సర్వే ప్రకారం అతను ఉద్యోగిగా పరిగణించబడతాడు. మళ్ళీ ఏడాది సర్వే చేసిననాటికి అతనికి ఆ ముందువారంలో రెండు గంటల పని మాత్రమే దొరికినా అతను మళ్ళీ ఉద్యోగిగానే పరిగణింపబడతాడు. అంతేకాని అతనికి లభించే పని సగానికి సగం తగ్గిపోయిందన్న వాస్తవం లెక్కలోకి రాదు. ఆ తరహాలోనే పని తగ్గిపోయినవారు ఎక్కువమంది ఉన్నారనుకోండి. అప్పుడు ప్రభుత్వ గణాంకాల ప్రకారం నిరుద్యోగం గతేడాది ఏ స్థాయిలో ఉండిందో, ఈ ఏడూ అదే స్థాయిలో ఉన్నట్టు అంచనా వస్తుంది. కాని, వాస్తవానికి నిరుద్యోగం రెట్టింపు అయింది కదా. ప్రభుత్వం ఉపయోగించే తక్కిన కొలబద్దల పరిస్థితీ ఇదే మాదిరిగా ఉంటుంది. ఆ కొలబద్దలేవీ వాస్తవ నిరుద్యోగాన్ని సక్రమంగా అంచనా వేయడానికి ఉపయోగపడవు. మరి వాస్తవ నిరుద్యోగాన్ని కరెక్టుగా అంచనా వేయడమెలా? పని చేయగల శక్తి, అవసరం ఉన్నవారిలో తలా ఒక్కరికీ లభిస్తున్న పని తగ్గిపోతుంటే అప్పుడు నిరుద్యోగం పెరుగుతున్నట్టు నిర్ధారణకు రావాలి. ఒక కార్మికుడికి ఒక గంట పని చేసినందుకు లభించే జీతంలో మార్పు లేకపోవచ్చు. ఐతే అతగాడికి ఎన్ని గంటలపాటు పని లభించిందన్న విషయంలో మార్పు ఉంది. గతంలోకన్నా తక్కువ గంటలు పని దొరికినప్పుడు అతని ఆదాయం తగ్గిపోతుంది. ఒకవేళ అతనికి గతంలోకన్నా ఎక్కువ గంటలపాటు పని దొరికితే అతని ఆదాయం పెరుగుతుంది. అందుచేత కార్మికుల తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయా, లేక తరుగుతున్నాయా అన్నదానిని బట్టి నిరుద్యోగం తగ్గుతున్నదీ, లేక పెరుగుతున్నదీ నిర్ధారించవచ్చు.

కనుక, ఇతర విషయాలలో మార్పులు లేవనుకుంటే కార్మికుల తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయా లేక తగ్గిపోతున్నాయా అన్నదానిని బట్టి నిరుద్యోగాన్ని అంచనా కట్టవచ్చునని చెప్పగలం. కాని ఇక్కడ సమస్య ఏమిటంటే ఇతర విషయాలలో మార్పులు లేకుండా ఉండడం అనేది కుదిరేపని కాదు. కార్మికుల తలసరి ఆదాయాలు తగ్గిపోవడం అంటే ఉత్పత్తిలో వచ్చిన మిగులులో వారి వాటా తగ్గిపోయిందని అర్థం. ఆ మిగులును దక్కించుకునేవారిలో లాయర్లు, అడ్వర్టైజ్‌మెంటు ఏజన్సీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు వంటి 'పరజీవులు' ఉంటారు. వారి వాటాకు వచ్చే మిగులు పెరుగుతుంది. ఐతే ప్రభుత్వం లెక్కల్లో వీరందరూ ఉద్యోగులుగానే పరిగణించబడతారు. కార్మికులు, రైతులు, చేతివృత్తిదారులు, మత్స్యకారులు తదితర సాంప్రదాయ వృత్తుల్లో జీవించేవారు - వీరందరి జీవనోపాధి ఏమిటన్నది మనకు సమస్య. వీరి తలసరి ఆదాయం పెరిగిందా, లేక తగ్గిందా అన్నది మన ప్రశ్న. కాని ప్రభుత్వం లెక్కల్లో వీరందరితోబాటు ఆ 'పరజీవులు' కూడా ఉద్యోగులు గానే లెక్క. వీరి పెరిగిన ఆదాయాలను కూడా కలిపి లెక్కకడితే వాస్తవ నిరుద్యోగం అంచనాలు తప్పుతాయి. అందుచేత తలసరి ఆదాయాలు పెరిగాయా లేక తరిగాయా అన్నది సరైన కొలబద్దగా ఉపయోగపడదు.

ప్రభుత్వం ఉద్యోగ వర్గాలుగా పరిగణించేవారిలో తక్కిన తరగతులకన్నా పైన ఉండే ఈ 'పరజీవుల' ఆదాయాలు పెరిగినా, లేక స్థిరంగా ఉన్నా వారి తలసరి ఆహార ధాన్యాల వినియోగం తగ్గదు. అందుచేత, దేశం మొత్తం మీద తలసరి ఆహార ధాన్యాల వినియోగం తగ్గిందంటే అసలైన శ్రామికుల తలసరి ఆదాయాలు తగ్గినట్టే భావించవచ్చు. ఆహార ధాన్యాల లభ్యత విషయంలో మరే ఇతర సమస్యలూ లేనట్టైతే ,అప్పుడు తలసరి ఆహారధాన్యాల వినియోగాన్ని నిరుద్యోగం అంచనా వేయడానికి సరైన కొలబద్దగా తీసుకోవచ్చు. నిరుద్యోగ పరిస్థితిలో మార్పులను, ఆకలి సమస్యలో వస్తున్న మార్పులను ఒకే గాటన కట్టడం సబబేనా అని కొందరు ప్రశ్నించవచ్చు. ఒకవేళ కరువు కాటకాల వంటివి వచ్చి ఆహార ధాన్యాల లభ్యత తగ్గి, అందువలన తలసరి వినియోగం తగ్గితే దానిని బట్టి నిరుద్యోగం పెరిగిందని చెప్పగలమా ? అని అడగవచ్చు. ఆహార ధాన్యాల లభ్యతకు ప్రకృతి వైపరీత్యాల వంటి ఇతర సమస్యలు ఏవీ ఆటంకాలు కాకపోతే, మార్కెట్లో ఆహారధాన్యాలు పుష్కలంగా దొరుకుతున్నా, ఆదాయం లేని కారణంగా వాటిని కొనుక్కోలేని పరిస్థితి వచ్చినప్పుడు మనం తప్పకుండా నిరుద్యోగం పెరిగిందని చెప్పవచ్చు. ఈ నయా ఉదారవాద కాలం మొత్తంగా చూసుకున్నప్పుడు దాదాపుగా ఎప్పుడూ భారతీయ ఆహార సంస్థ దగ్గర ఆహారధాన్యాల నిల్వలు పుష్కలంగా ఉంటూనే వచ్చాయి. ఏ మోతాదులో నిల్వలు అవసరమో అంతకన్నా ఎక్కువగానే ఈ నిల్వలు ఎప్పుడూ ఉన్నాయి. అందుచేత ఈ కాలంలో ఇతర కారణాల వలన ఆహారధాన్యాల లభ్యతకు ఇబ్బందులు ఏర్పడ్డాయని అనలేం. కనుక తలసరి ఆహారధాన్యాల వినియోగం ఈ కాలంలో నిరుద్యోగం మీద అంచనాకు ఒక సరైన కొలబద్దగా ఉండితీరుతుంది. ప్రతీ ఏడూ ఆహారధాన్యాల లభ్యత ఒకే విధంగా ఉండదు. అది వాస్తవమే. కాని ఆ లభ్యత ధోరణులు ఎలా ఉన్నాయనేది మనకు ఇక్కడ ముఖ్యం. అందుకని మనం ఇక్కడ మూడేళ్ళ సగటును పరిగణన లోకి తీసుకుందాం. ఉదారవాద విధానాల ప్రారంభ సంవత్సరాలలో ఒక మూడేళ్ళ కాలంతో పోల్చినప్పుడు ఇటీవలి మూడేళ్ళ కాలంలో ఆహారధాన్యాల వినియోగంలో వచ్చిన మార్పు పరిశీలిద్దాం. ఆర్థిక ఉదారవాద విధానాలు ఇక ప్రారంభంకానున్నాయి అన్న కాలంలో, 1989-1991 మూడేళ్ళ కాలంలో తలసరి ఆహార ధాన్యాలవినియోగం సాలుకు 180.2 కిలోలు ఉండగా, కరోనా వచ్చే ముందరి కాలంలో 2016-18 మూడేళ్ళ కాలంలో అది 178,7 కిలో లకు పడిపోయింది. అంటే మన వాదన ప్రకారం, అంతకు ముందరి కాలంతో పోల్చితే నయా ఉదారవాద విధానాలు అమలు జరిగిన కాలంలో నిరుద్యోగం పెరిగింది. ఈ మూడేళ్ళలోనే కాదు, 1989-91 తర్వాత ఏ మూడేళ్ళ కాలంలోనూ అంతకు మునుపు ఉన్న ఆహారధాన్యాల వినియోగ స్థాయిని చేరుకోలేదు. అందుచేత నిరుద్యోగం ఈ కాలంలో పెరిగిందనేది తిరుగులేని వాస్తవం. ఈ నిర్ధారణను బలపరిచే వాదన ఇంకొకటి ఉంది. ఉపాధిహామీ పథకం ప్రారంభించాక కూలీలకు అదనంగా పని దొరికింది. దాని ఫలితంగా ఆహారధాన్యాలను కొనుగోలు చేయగల శక్తి వారికి పెరిగింది. అలా పెరిగినా, తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోతూనే వచ్చింది. అంటే, ఒకవేళ ఉపాధి హామీ పథకం లేకపోయినట్టైతే పరిస్థితి ఇంకా దారుణంగా ఉండి వుండేది. నిజానికి ఉపాధిహామీ పథకం అదనపు పని దినాలను కల్పించగలిగే ఒక విధానమే తప్ప నిరుద్యోగానికి అసలైన పరిష్కారం కాదు. అన్ని పరిమితులున్నప్పటికీ దాని వలన ఎంతో కొంత ఉపాధి కల్పించబడింది. ఐనప్పటికీ, ఈ నయా ఉదారవాద కాలంలో నిరుద్యోగం పెరిగింది. అంటే, నయా ఉదారవాద విధానాలకు ఉపాధిని కల్పించే శక్తి ఎంత తక్కువో మనకు స్పష్టం అవుతుంది. ఈ విధంగా నిరుద్యోగం పెరిగిపోడానికి రెండు కారణాలు ప్రధానం. మొదటిది: సహజంగా కార్మికుల కుటుంబాలలో జనాభా పెరుగుదల వలన పెరిగే నిరుద్యోగం తోబాటు... గ్రామాల్లో చితికిపోయిన రైతులు, చేతివృత్తులవారు ప్రత్యామ్నాయ ఉపాధిని వెతుక్కుంటూ పట్టణాలకు వలస పోవడం. ఇలా వారు గ్రామాలను వదలి రావడానికి కారణం ఈ నయా ఉదారవాద విధానాలే. రైతులకిచ్చే సబ్సిడీలకు కోత పెట్టడం, వారి పంటలకు గిట్టుబాటు ధరలను, మార్కెట్‌ను గ్యారంటీ చేయడానికి నిరాకరించడం ఆ విధానాలలో భాగమే. ఇక రెండో కారణం : సాంకేతిక పరిజ్ఞానాన్ని యథేచ్ఛగా దిగుమతి చేసుకోడానికి అనుమతులు ఇవ్వడం, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ఆదేశాలకు తలొగ్గి అన్ని రంగాలలోనూ వ్యవస్థీకృత మార్పులకు తెర తీయడం వలన ఉన్న ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోయాయి. ఎంత ఎక్కువగా జిడిపి పెరిగినా, ఉపాధి అవకాశాలు మాత్రం తగ్గిపోతున్నాయి. ఈ రెండు కారణాల వలన నయా ఉదారవాద కాలంలో నిరుద్యోగం పెరుగుతూనే వుంది. ఐతే ప్రభుత్వ గణాంకాలు మాత్రం ఈ నిరుద్యోగం పెరుగుదలను ప్రతిబింబించవు. మనం పైన తెలిపిన ప్రత్యామ్నాయ, పరోక్ష పద్ధతుల ద్వారా మాత్రమే ఈ నిరుద్యోగాన్ని సరిగ్గా మదింపు చేయగలం.




## ఫెడరలిజంపై మరో దాడి

కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాల హక్కులను ఒక్కొక్కటి కబళిస్తున్నది. జిఎస్‌టి కావచ్చు, నూతన విద్యా విధానం కావచ్చు, విద్యుత్ చట్ట సవరణలు కావచ్చు. సహకార చట్టంలో మార్పులు కావచ్చు, ఇలా ప్రతి అంశంలోను రాష్ట్రాల అధికారాలకు గండి కొట్టి, కేంద్రం తన పెత్తనాన్ని పెంచుకోజూస్తున్నది. తాజాగా బిఎస్‌ఎఫ్ అధికార పరిధిని విస్తరిస్తూ కేంద్ర హోం శాఖ ఏకపక్షంగా జారీ చేసిన ఆదేశాల్లో ఇది మరింత స్పష్టంగా అగుపిస్తోంది. భారత్-పాకిస్తాన్ యుద్ధం తరువాత తీసుకొచ్చిన బిఎస్‌ఎఫ్ యాక్ట్-1968 కింద 2014లో జారీ చేసిన ఆదేశాలను సవరిస్తూ కేంద్రం తాజా నోటిఫికేషన్‌ను విడుదలజేసింది. పంజాబ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, మిజోరం, మణిపూర్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ వంటి రాష్ట్రాలు, జమ్మూ కాశ్మీర్, లడఖ్ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలు దీని పరిధిలోకి వస్తాయి. అంతర్జాతీయ సరిహద్దు కలిగిన రాష్ట్రాల్లో బోర్డర్ నుంచి 50 కి.మీ పరిధిలో ఎవరినైనా సోదా చేయడానికి, అరెస్టు చేయడానికి లేదా వేటినైనా స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర భద్రతా బలగాలకు ఇది పూర్తి అధికారమిస్తుంది. ఇంతకుముందు ఈ పరిధి 15 కి.మీ.గా ఉండేది. రాజస్థాన్, గుజరాత్ లో 80 కి.మీ.గా ఉన్న పరిధిని ఇప్పుడు 50కి. మీ. కి తగ్గించింది. పంజాబ్‌లో సగభాగం బిఎస్‌ఎఫ్ పరిధిలోకి వెళ్లిపోతుంది. అస్సాంలోనూ ఇదే పరిస్థితి. భద్రత పేరుతో రాష్ట్రాల హక్కులను కబళించే కేంద్ర ప్రభుత్వ చర్యను పంజాబ్, పశ్చిమ బెంగాల్ తీవ్రంగా నిరసించాయి. అస్సాం ప్రజలు వ్యతిరేకిస్తున్నా, అక్కడి బిజెపి ప్రభుత్వం మాత్రం గమ్మున కూర్చొంది. ఈ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేసింది. కాంగ్రెస్, టిఎంసి తదితర పార్టీలు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే ఇటువంటి నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత రాష్ట్రాలను సంప్రదించడం కానీ, రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవడం కానీ జరగలేదు. ఇది మోడీ ప్రభుత్వ ఫెడరల్ వ్యతిరేక, నిరంకుశ పోకడలకు మరో తార్కాణం. శాంతి భద్రతలు అనేవి రాష్ట్రాల పరిధికి సంబంధించిన అంశం. భద్రత పేరుతోనో, మరో కారణం తోనో రాష్ట్రాల హక్కులను కాలరాయడం అనుమతించరానిది. దేశ భద్రతకు ముప్పు ఏర్పడినప్పుడు, తీవ్ర కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే కేంద్రం జోక్యానికి అవకాశముంది. అప్పుడు కూడా రాష్ట్రాలను సంప్రదించాలని రాజ్యాంగ నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఏ విధంగా చూసినా కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఫెడరల్ సూత్రాలకే విరుద్ధం. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్లు అధికారంలోకి వచ్చారు కాబట్టి ఉగ్రవాద ప్రమాదం పెరిగిపోతోందని, హెరాయిన్ వంటి డ్రగ్స్ దేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్నాయని, విదేశీయులు చొరబడుతున్నారని, వీటిని నివారించేందుకే బిఎస్‌ఎఫ్ బలగాలకు అధిక అధికారాలిచ్చామని కేంద్రం చెప్పడం చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేతకు అన్న చందంగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డాగా ఉన్న గుజరాత్‌లో బిఎస్‌ఎఫ్ పరిధిని ఎందుకు తగ్గించినట్లు? ఇటీవల 3,200 కిలోల హెరాయిన్ కంట్కెటనర్ గుజరాత్ లోని ముంద్రా పోర్టులో పట్టుబడింది. 2019-20 లో యు.పి, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధికంగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. 2018-19లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లలో పట్టుబడ్డాయి. పంజాబ్, బెంగాల్, అస్సాం అందులో ఎక్కడా లేవు. కేంద్రంలో యుపిఎ-2 ప్రభుత్వం బిఎస్‌ఎఫ్ పరిధిని విస్తరిస్తామన్నప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో నరేంద్ర మోడీ ఆనాడు దానిని వ్యతిరేకించారు. ఇప్పుడదే వ్యక్తి సరిహద్దుల్లో విధులు నిర్వర్తించాల్సిన భద్రతా దళాలను జనావాసాల తనిఖీలకు, అనుమానం ఉన్న వ్యక్తులను నిర్బంధించేందుకు, ప్రాథమిక హక్కులను హరించేందుకు వినియోగించాలంటున్నారు.

# కామ్రేడ్ గుండా మల్లేష్ ప్రధమ వర్ధంతి సభను జయప్రదం చేయండి




బెల్లంపల్లి అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ గుండా మల్లేష్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్, బెల్లంపల్లి పట్టణం కార్యదర్శి చంద్ర మాణిక్యం అన్నారు. బుధవారం నాడు బాబు క్యాంపు బస్తీ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు దాజి శంకర రావు, భాశెట్టి గంగారావ్, పోతుగంటి పోశెట్టి ల స్ఫూర్తితో 1966లో కమ్యూనిస్టు పార్టీలో చేరారని చేరినప్పటి నుండి కమ్యూనిస్టు ప్రజాసంఘాల ఉద్యమాల్లో పాల్గొంటూ మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాడని తెలిపారు. 1967 లో స్థానిక రామ ట్రాన్స్పోర్ట్లో డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ ని స్టార్ట్ చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేశారని 1971 సంవత్సరంలో సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ గా ఉద్యోగంలో చేరి పార్టీ అవసరాల రీత్యా ఉద్యోగాన్ని సైతం వదులుకొని పూర్తికాలపు కార్యకర్తగా పనిచేశారని, అంచెలంచెలుగా ఎదుగుతూ 1983లో తెలుగుదేశం ప్రభంజనం లో అసిఫాబాద్ అసెంబ్లీ స్థానం నుండి మూడు దఫాలుగా ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ఢిల్లీకి వెళ్లిన ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారని శ్రీకృష్ణ కమిటీ తో చర్చలు జరిపి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎంతో అవసరం అని అసెంబ్లీలో గర్జించిన మహాయోదుడ్నిఅని వారన్నారు. బెల్లంపల్లి పట్టణానికి గత ముఖ్యమంత్రులతో మాట్లాడి ఆసిఫాబాద్ నియోజక వర్గంలో పలు ప్రాజెక్టుల సాధనలో కృషి చేశారని బెల్లంపల్లి పట్టణంలో డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల బస్టాండ్ నిర్మాణం లో ఎంతో కృషి చేశారని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తని, అలాగే వ్యవసాయ కార్మిక సంఘాన్ని, దళిత హక్కుల పోరాట సమితి నిర్మాణం చేయడంలో ఎనలేని కృషి చేశారని వారన్నారు, బెల్లంపల్లి పట్టణంలో జన్మించి అనేకమంది విప్లవకారులకు జన్మనిచ్చిన రాష్ట్ర జాతీయ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జీవితం పేద ప్రజలకు ఆదర్శంగా ఉండాలని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన మహా నాయకుడు అని వారన్నారు, ఈనెల 24న జరిగే గుండా మల్లేష్ ప్రథమ వర్ధంతి సభకు జాతీయ నాయకులు కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, వైగట్టయ్య, సీతారామయ్య, సత్యనారాయణ, విలాస్, తదితరులు హాజర వుతున్నారని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట చంద్రశేఖర్, గుండా చంద్ర మాణిక్యం, బొల్లం పూర్ణిమ, మిట్టపెల్లి వెంకటస్వామి, బొంకూరు రామచందర్, బండారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## తహశిల్దార్ కార్యాలయంలో వాల్మికి మహర్షి జయంతి వేడుకలు

మందమర్రి అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో వాల్మికి మహర్షిజయంతి వేడుకలను తహశిల్దార్ రాయలింగు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలింగు వాల్మికి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వాల్మికి మహర్షి జయంతిని అదికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాల్మికి జీవితం మానవాళికి ఆదర్శం అని ఆయన అన్నారు. ఆయన రచించిన రామయణ మహాకావ్యం మానవ సంబందాల విలువలను చక్కగా పొందుపరిచారని తెలిపారు. కృషిఉంటే మనుషులు ఋషులవుతారు అనడానికి బందిపోటుగా ఉన్న వాల్మికి రామయణం రచించడమే నిదర్శనమని అన్నారు. అనంతరం వాల్మికి బోయ సంఘం కన్వినర్ రవి వాల్మికి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మికి జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన ఆయన అన్నారు. వాల్మికి బోయలను ఎస్టి జాబితాలో చేర్చడానికి వేసిన చెల్లప్ప కమీషన్ బోయల స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి ప్రభత్వానికి నివేదిక అందించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి బోయల ఎస్టీ కల కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీర్దావర్లు, రవికిశోర్, నవీత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి టైపిస్టు కిరణ్మయి, వాల్మికి బోయ సంఘం నాయకులు కుర్రె శ్రీనివాస్, పట్టణ అద్యక్ష్యులు బోగి వెంకటేశ్వర్లు, మండల శంకర్ , బుకాల సంతోష్, తహశిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యానికి వాల్మీకి సేవలు మరువలేనివి: జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (ప్రజాపాలన) : తెలుగు సాహిత్యానికి వాల్మీకి సేవలు మరువలేనివని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు డిఆర్ఓ కదం సురేష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటవీ తెగకు చెందిన వాల్మీకి కరువుల వల్ల బ్రతుకు తెరువు కోసం ఉత్తర భారతదేశం నుండి వలస బాట పట్టాలని అన్నారు. ఆర్య తెగకు చెందిన సప్తఋషులచే జ్ఞానోదయమైన తర్వాత మహర్షి గా మారి దండకారణ్యం( నల్లమల అడవులు) గుండా దక్షిణ భారతదేశం, ఆ తరువాత శ్రీలంకకు వలస వెళ్లాడని, మార్గమధ్యంలో వివిధ ప్రదేశాలలో బస చేస్తూ అడవి ఆకులు, దుంపలు తింటూ విశ్రాంతి సమయంలో తన రామాయణం కావ్యాన్ని దేవనాగరి ఏపీలో రాస్తూ తను వెళ్లిన ప్రదేశాల్ని కావ్యంలో పేర్కొన్నారని కొనియాడారు. బోయ జాతికి ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చారని అన్నారు. 2017 నుండి తెలంగాణలో ఆయన జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లో విజయవంతమైన రక్తదాన శిబిరం



బెల్లంపల్లి అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లిలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో గత రెండు సంవత్సరాల నుండి రక్త నిల్వలు లేక బ్లడ్ బ్యాంకులన్ని నిరుపయోగంగా ఉన్నాయని, దీని ఫలితంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తలసేమియా వ్యాధి గ్రస్తులు, రక్తహీనతతో బాధపడుతున్నవారు, అత్యవసరంగా ప్రమాదాల్లో గురయిన వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు బుధవారం నాడు ఏర్పాటు చేసిన ఈ మెగా రక్తదాన శిబిరం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రానున్న రోజుల్లో నేను కూడా రక్త బాధితులకు ఉపయోగపడే విధంగా రక్తదాన శిబిరాన్ని రానున్న మూడు నెలల్లో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, డాక్టర్లు, పట్టణంలోని అనుభవ వైద్యులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,మార్వాడి యువమంచ్ నాయకులు, ఏసీపి ఎడ్ల మహేష్, బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ లో పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్స్ బెల్లంపల్లి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముస్కే రాజు, బెల్లంపల్లి రూరల్ సిఐ కే, జగదీష్, తాండూర్ సిఐ బాబురావు, మందమర్రి సి ఐ, ప్రమోద్ రావు, బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐ రాములు, మూడవ టౌన్ ఎస్ఐ సమ్మయ్య, తాండూర్ ఆర్.ఎస్.ఐ కిరణ్ కుమార్, మాదారం ఎస్సై మానస, భీమిని ఇఎస్ఐ ఆస్పత్రి కొమురయ్య, కన్నె పెల్లి ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, నెన్నెల ఎస్సై రమాకాంత్, కాసిపేట ఎస్సై నరేష్ ఇప్పుడు, దేవాపూర్ ఎస్సై విజేందర్, మందమర్రి ఎస్సై భూమేష్, రామకృష్ణాపూర్ ఎస్సై సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో వాల్మికి మహర్షి వేడుకలు నిర్వహించిన కమీషనర్ గద్దె రాజు



మందమర్రి అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఆద్వర్యంలో వాల్మికి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అదికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా కమిషనర్ రాజు వాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బోయవాడైన వాల్మికి ఋషిగా మారి రామాయణం రచించి మనిషి మారితే ఋషులు అవుతారన నిరూపించిన వాడని ఆయన ఆదర్శంగా తీసుకొని ఆ పట్టుదలతో అందరూ ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఏ రాజేందర్, సీనియర్ అసిస్టేంట్ ఆర్ లక్ష్మీకాంతరావు,ఇంచార్జి టియంసి ఏ రఘురాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం గోపికృష్ణ, డేటా ప్రాసెస్సింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్, కాసర్ల రాజలింగ్, ఇతర కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిమ్మత్ రావు పేట్ లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించిన సర్పంచ్ పునుగోటి కృష్ణారావు



కొడిమ్యాల, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి):కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట్ లో గ్రామపంచాయతీ ఆవరణలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ఆరోగ్యశాఖ సిబ్బంది తో కలసి నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, చేతులను పరిశుభ్రం గా ఉంచుకుంటే తొంబైశాతం వ్యాధులు దారిచేరవాణి ఆహారపాదర్ధలు తినే ముందు గాని మాలమూత్ర విసర్జన కు వెళ్లిన తరువాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. ఇ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, డాక్టర్ నవనీత, ఏఎన్ఎం లు రాజశ్రీ, పద్మా, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, ఫారెస్ట్ ఆఫీసర్ శేఖర్, అంగన్వాడీ సిబ్బంది రాజమణి, సుశీల, విపిఓ శ్రీను, ఆశసిబ్బంది గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామ్ ఇంటిపై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నాం :టిడిపి




బెల్లంపల్లి అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లోని టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి రామ్ ఇంటి పైన వైసిపి నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నాడు బెల్లంపల్లి పట్టణం లోని బాబు క్యాంపు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడిని నిరసిస్తూ రాష్ట్ర బంద్ కి పిలుపు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ. శాంతియుత వాతావరణం లో నిరసన తెలిపి బంద్ చేయడానికి సిద్ధం అవుతున్న నాయకులను తెల్లవారే సరికి హౌజ్ అరెస్టు పేరు మీద పోలీస్ లను మోహరించడం పిరికిపంద చర్యగా భావిస్తున్నామన్నారు. డిజిపి కార్యాలయానికి కూత వేటు దూరంలో లో గల టిడిపి కేంద్ర కార్యాలయం పైన వందల మంది గూండాలు పట్టపగలే దాడి చేస్తే ఆపలేని వారు, నేడు ముందస్తుగా సంఘటన జరగకుండా చర్యలు పేరు మీద నాయకులను అరెస్టు చేయడం అత్యంత హేయనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిల్లా కార్యదర్శులు రాజ్ కుమార్ పాండే, అమానుల్లాఖాన్, పట్టణ నాయకులు అంబాల మచ్చయ్య, అచ్చయ్య మైనార్టీ నాయకులు ఎస్.కె మహబూబ్ ,పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతతోనే మెరుగైన ఆరోగ్యం



యాదాద్రి అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి :మంచి ఆహారపుఅలవాట్లు, మెరుగైన జీవన శైలి,మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండడం వలన ఆరోగ్యకరంగా జీవించవచ్చని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన “అసంక్రమిత వ్యాధుల నివారణ,ఆరోగ్య అవగాహన”సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు ఆరోగ్య సూచనలు చేశారు. నేటి జీవన విధానాల్లో వ్యక్తి గతంగా, వృత్తిపరంగా మానసిక సమస్యలు, కోపం,భయం,ఈర్ష మొదలైన భావోద్వేగ ప్రతిచర్యల వలన మన శరీరంలో ఎడ్రినలిన్,కార్టిజల్ అనే హార్మోన్లు రక్తంలోకి విడుదలై గుండె వేగంగా కొట్టుకోవడం వలన రక్తపోటు పెరుగుతుందన్నారు. సమయానికి తినడం,నిద్రించడం, శారీరక శ్రమ చేయడం,మానసికంగా ప్రశాంతంగా ఉండడం వలన అసంక్రమిత వ్యాధులైన బీపీ,షుగర్,క్యాన్సర్,గుండె నరాలకు సంబంధించిన వ్యాధుల భారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. ఆకుకూరలు,కూరగాయలు,పప్పుధాన్యాలకు సంబంధించిన ఆహారం తీసుకోవాలని,ఆల్కహాల్, కూల్ డ్రింక్,పొగాకు సంబంధిత పధార్థాలు వాడకూడదని అన్నారు. చెక్కర,ఉప్పు,నూనె సంబంధిత ఆహార పధార్థాలు తగ్గించాలన్నారు. మంచి ఆలోచ నలు,ఆహారం,మెరుగైన జీవన విధానంతో ఆరోగ్యంగా జీవించ వచ్చునని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య పర్యవేక్షకుడు నాశబోయిన నరసింహ,హెల్త్ అసిస్టెంట్ కే.శోభారాణి,104 సిబ్బంది ఎ.చంద్రయ్య, ఉపేందర్రెడ్డి,ఆశాకార్యకర్తలు ఏం.సంతోష, రాణి,అరుణ, ఎ.సంతోష, బాలింతలు,గర్భిణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేశంలోవందకోట్ల వ్యాక్సినేషన్ పూర్తయిన సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



బాలాపూర్:అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: బిజెపి నేతలులి అన్ని దేశాల కన్నా ముందే వ్యాక్సిన్ రీలిజ్ చేసి మనదేశ ప్రజల ప్రాణాలు కాపాడిన దేశ ప్రధాన నరేంద్ర మోడీని భాజపా మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (కోవిడ్ 19 సెంటర్ దగ్గర) 26వ డివిజన్ కార్పొరేటర్ భాజపా కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా ఆధ్వర్యంలో దేశం మొత్తం100 కోట్లు వ్యాక్సిన్ పూర్తయిన సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాళ్లతో పాటు కోవిడ్19 సెంటర్లో పనిచేసే సిబ్బందికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భాజపా మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ.....నరేంద్ర మోడీ దేశంలో 100 కోట్ల వ్యాక్సిన్ ఈ రోజుకు పూర్తయిన యావత్ ప్రపంచ ప్రజల తరఫున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు క్షేమంగా ఉండాలని, అన్ని దేశాల కన్నా ముందే వ్యాక్సిన్ రిలీజ్ చేసి దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన నటువంటి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సోమేశ్, మాజీ అధ్యక్షులు వరికుప్పల బుచ్చి రాములు, కార్పొరేటర్ నీలా రవి నాయక్, యాదగిరి యాదవ్, రాజశేఖర్ రెడ్డి, అనిత నాయక్, నరసింహ్మా యాదవ్, శ్రవణ్, బీమ్ రాజ్, తిరుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తుమ్మల రమేష్, బొజ్జ పరమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ శ్యామ్, దామోదర్ రెడ్డి, కాశీరాము, శ్రీను నాయక్, నవీన్, పోలే రాజు, స్వామి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా బోనకల్ ఆర్ ఓ బి



బోనకల్, అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి : బోనకల్ మండల కేంద్రంలో గల ఆర్ వో బి బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. ముఖ్యంగా ప్రతిరోజు రద్దీగా ఉండే ఆర్ ఓ బి గుంతలు పడి ఇనుప చువ్వలు బయట పడిన కూడా ఆర్ ఓ బి అధికారులు చూసీచూడనట్లుగా వెళ్ళిపోతున్నారు. ఈ విధంగా గుంతల పడి రాత్రిపూట ఆర్ ఓ బి పై విద్యుత్ దీపాలు లేని కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కూడా ఆర్ ఓ బి అధికారులు పట్టించుకోవడం లేదు అదేవిధంగా ఆర్ ఓ బి బ్రిడ్జి పైన విద్యుత్ లైట్లు అమర్చని కారణంగా ఈ గుంతలు పడి ఇనుప సువ్వలు బయటపడి ఉండటం వలన రాత్రిపూట ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కనుక అధికారులు స్పందించి ఆర్ ఓ బి పై విద్యుత్ లైట్లు అమర్చే విధంగా తమ పై అధికారులకు తెలియజేయాలని, అదే విధంగా ఎటువంటి ప్రమాదాలు జరిగినా చూసి చూడనట్లుగా వెళ్ళిపోతున్న ఆర్ ఓ బి అధికారులు ఈ ప్రమాదాలకు బాధ్యత వహించవలసి ఉంటుంది అని తెలియ పరచడమైనది. కనుక ఇకనైనా అధికారులు స్పందించి ఆర్ ఓ బి పై ఉన్న గుంతలను మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను కోరడమైనది.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం పంపిణీ




కొడిమ్యాల, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం డబ్బ తిమ్మయ్య పల్లి గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం లో భాగంగా దుర్గా గ్యాస్ ఏజెన్సి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సురకంటి ముత్యం రెడ్డి గోల్కొండ రాజు కట్ట అనిల్ బైరి సంజీవ్ గాజుల ప్రసాద్ పాల్గొన్నారు.

## యంబిసి కార్పొరేషన్ చైర్మన్ ను నియమించాలి

### బీసీ జాగృతి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎఓ కు వినతి



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్20, ప్రజాపాలన :మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (యంబిసి) కార్పొరేషన్ చైర్మన్ ను నియమించాలనిమంచిర్యాల జిల్లా బీసీ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎఓ సురేష్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి జాగృతి జిల్లా కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన తరగతులు రాష్ట్రంలో 25% ఉన్నప్పటికీ ప్రభుత్వం వారి అభివృద్ధి ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 4 సంవత్సరాల క్రితం యంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కార్పొరేషన్ చైర్మన్ నియమిస్తూ వెయ్యి కోట్ల నిధులు విడుదల చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. చైర్మన్ పదవి కాలం ముగిసి మూడు సంవత్సరాలు అవుతున్న మళ్లీ చైర్మన్ని నిమించలేదని అన్నారు. వెయ్యి కోట్లు ప్రకటన చేసి నాలుగు సంవత్సరా లు అవుతున్నప్పటికీ నిధులు కేటాయించలేదని అన్నారు.యంబిసి లు కడు దయనీయ స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. వీరు జనాభా లో 25 శాతం ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, కాంట్రాక్ట్ , పారిశ్రామిక రంగంలో కనీసం అడుగు పెట్టలేని దృష్టి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,పట్టణ ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్ ,పట్టణ కార్యదర్శి తోకల మహేష్ ,కార్యనిర్వాహక కార్యదర్శి ,గుమ్ముల శ్రీనివాస్ ,కాగితల సత్యనారయణ ,ప్రచార కార్యదర్శి కిర్తి రవి ,సినియర్ నాయకులు ,ఆరేందుల రాజేశం ,గుమ్ముల సుదర్శన్ , నాయకలు సల్ల విజయ్ కుమార్ ,గుంట అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## టిడిపి కార్యాలయంపై దాడిని ఖండిస్తూ నిరసన





బోనకల్, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల పరిధిలోని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం రోజున వై యస్ ఆర్ పార్టీ గూండాలు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పై మరియు వివిధ జిల్లాల పార్టీ కార్యాలయాలపై జరిగిన దాడులను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ బోనకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిరసన కార్యక్రమం తెలియచేస్తూ ఏ పి సి యమ్ జగన్ మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను బోనకల్ ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో దగ్ధం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి మాదక ద్రవ్యాలు, గంజాయి ఎగుమతి, దిగుమతి చేసుకుంటున్నాడని కోమిరెడ్డి పట్టాభి మాట్లాడటం జరిగింది. వై ఎస్ ఆర్ పార్టీ గుండాలు మంగళగిరి లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై సుమారు 200 మంది గుండాలు పార్టీ ఆఫీస్ ను ధ్వంసం చెయ్యటం జరిగింది. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యనికి గొడ్డలి పెట్టు లాంటిది దీనికి ప్రజాస్వామ్య వాదులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మేధావులు దీనిని ఖండించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ లో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి కావున కేంద్ర ప్రభుత్వం కలగచేసుకుని తక్షణమే రాష్ట్రపతి పాలన పెట్టమని డిమాండ్ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాధినేని హనుమంతరావు, ఖమ్మం పార్లమెంట్ రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మైనేని రవికుమార్, రాష్ట్ర ఎస్ టి సెల్ కార్యదర్శి బానోత్ శివలా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మరీదు బరకయ్య,మండల వాణిద్య విభాగం అధ్యక్షులు సాధినేని కొండలరావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాసీం సాహెబ్,చిరునోముల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, మండల ప్రచార కార్యదర్శి చంద్ర ప్రసాద్, ఎస్. సి సెల్ మండల నాయకులు కన్నీపోగు రవీంద్ర,మండల కార్యదర్శి బండి రామారావు, మండల కమిటీ సభ్యులు రావూరి మంగయ్య, పెద్ద బీరవల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పందివెంకట్రావు, మరీదు కొండలు, బలవంతపు. వెంకటరత్నం కొమ్మినేని సైదేశ్వరావు, చిత్రాల వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో కేటీఆర్ నిర్వహించిన పార్టీ సమావేశంలో పాల్గొన్న మేయర్లు జక్కా వెంకట్ రెడ్డి సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, అక్టోబర్20 (ప్రజాపాలన ప్రతినిధి) : టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్లో బుధవారం నాడు టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రివర్యులు కేటీఆర్ మరియు కార్మికశాఖా మాత్యులు చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో పీర్జాదిగూడ, బోడుప్పల్ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కేటీఆర్ పార్టీ బలోపేతానికి కృషిచేయవలసిన అంశాలను తెలియజేయడం జరిగింది.ప్రభుత్వ పథకాల వల్ల లబ్దిపొందిన వారిని స్వయంగా కలిసి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.అక్టోబర్ 25న హైటెక్స్ లో జరిగే సభకు మరియు 27న జరిగే నియోజకవర్గ సమావేశాలకు సన్నద్ధమవ్వాలని నవంబర్ 15న జరిగే భారీ విజయగర్జన సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ టీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి ,మేడ్చల్ యువజన నాయకుడు చామకూర మహేందర్ రెడ్డి, మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా,మేడ్చల్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి మరియు వివిధ కార్పొరేషన్ మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు,కార్పొరేటర్లు తదితరులు హాజరయ్యారు.

## ఇసుక లారీ డ్రైవర్లకు పియాగో ఆటో డ్రైవర్లకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు అవగాహనా కార్యక్రమం



మేడిపల్లి, అక్టోబర్20 (ప్రజాపాలన ప్రతినిధి) :రాచకొండ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోడ్రన్ బ్రెడ్ కంపెనీ, ఉప్పల్ చౌరస్తా వద్ద ఇసుక లారీ డ్రైవర్లకు, పియాగో ఆటో డ్రైవర్లకు రాచకొండ ట్రాఫిక్ శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇసుక లారీ నో ఎంట్రీ సమయంలో పోలీసు స్టేషన్ పరిధిలోకి రావద్దని, టైం ముగిసిన అనంతరమే రావాలని, లారీలను రోడ్ల ప్రక్కన అపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని, పెండింగ్ చల్లాన్ లు ఉంటే చెల్లించాలి అని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరదాని, వాహానానికి సంభందించి ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రములు అన్ని సరిగా దగ్గర పెట్టుకోవాలని పోలీసు వారు బండి అపి అడిగినప్పుడు చూపించాలని తెలిపారు. వాహానాలకు ముందు, వెనక నంబర్ ప్లేట్ కనిపించే విధంగా ఉంచాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇనస్పెక్టర్లు నర్సింగ్ యాదయ్య, కాశీవిశ్వనాథ్ లు, ఏ.యస్.ఐ.లు శ్రీనివాసరావు, బాలరాజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయాలి

### ఎంఆర్పిఎస్ జిల్లా మహిళా నాయకురాలు అన్నపూర్ణ



వికారాబాద్ బ్యూరో 20 అక్టోబర్ ప్రజాపాలన : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఛలో హైదరాబాద్ మాదిగ ఉద్యోగుల 5వ జాతీయ మహా సభకు సంబంధించిన గోడపత్రికను మండల అధ్యక్షురాలు వై.పుష్పారాణి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..1994లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే ప్రధానాంశంగా ఎంఆర్పిఎస్ ఉద్యమం ఏర్పడిందని గుర్తు చేశారు. ఉద్యమం ద్వారా ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణను సాధించి 2000 నుండి 2004 సంవత్సరం వరకు అమలు పరచడం జరిగిందని పేర్కొన్నారు. వర్గీకరణ కోసమే కాకుండా మందకృష్ణ మాదిగ సమాజంలోని అన్ని వర్గాల పేదల కొరకు అహర్నిశలు కృషి చేశారని వివరించారు. ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నిరుపేదలకు రేషన్ కోటా పెంపు వంటి విషయాల గురించి పోరాటం చేశారని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో ప్రయోజనం పొందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములమ్మ, లక్ష్మీ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ కార్యక్రమం



ఎర్రుపాలెం అక్టోబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి:మండల కేంద్రంలో తక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ నందు సర్పంచ్ కూరపాటి సుందరమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో కరోనా వ్యాక్సిన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కూరపాటి సుందరమ్మ మాట్లాడుతూ గ్రామంలో 90 శాతం వరకు వ్యాక్సినేషన్ పూర్తయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ, కార్యదర్శి కే శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు రాణి, మాణిక్యం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోవిడ్ 19 వ్యాక్సినేషన్ 100 కోట్లు పూర్తి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 20 అక్టోబర్ ప్రజాపాలన : కోవిడ్ 19 వ్యాక్సినేషన్ 100 కోట్లు పూర్తయ్యిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో భారతీయ జనతాపార్టీ వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో కోవిడ్ వ్యాక్సినేషన్ 100 కోట్లు పూర్తయిన సందర్భంగా వ్యాక్సినేషన్ కు సహకరించిన డాక్టర్లు నర్సులు వైద్య సిబ్బందిని సన్మానించారు. సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపి దేశం మొత్తం ఉచితంగా వ్యాక్సిన్ అందించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా వ్యాక్సినేషన్ 100 కోట్లు పూర్తి చేసుకున్నందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిన అమెరికా కంటే ఎక్కువగా వ్యాక్సినేషన్ పూర్తిచేసి కోవిడ్ మహమ్మారి నుంచి భారత దేశ ప్రజలను రక్షించినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. వికారాబాద్ బాల కేంద్రంలోని వ్యాక్సినేషన్ సెంటర్ వద్ద వ్యాక్సినేషన్ చేస్తున్న వైద్య సిబ్బందిని సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపి ఇకముందు కూడా వ్యాక్సినేషన్ కు పూర్తిగా సహకరించి భారత దేశాన్ని దేశ ప్రజలను కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షులు రాజేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సుచరిత యువ మోర్చా రాష్ట్ర అదనపు కార్యదర్శి వివేకానంద రెడ్డి సీనియర్ నాయకులు రాములు బూస శ్రీకాంత్ పోకల సతీష్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష మోర్చా రాష్ట్ర నాయకులు సాయి చరణ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి రవితేజ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## రైతులపై కాల్పులకు కారణమైన కేంద్ర మంత్రి అజరు మిశ్రాను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి తెలంగాణా రైతురాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు పి.జంగారెడ్డి, టి.సాగర్ లు హాజరై వారు మాట్లాడుతూ రైతులపై కాల్పులకు కారణమైనా కేంద్ర హౌంశాఖ సహయ మంత్రి అజరు కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న ఉత్తర ప్రదేశ్‌లోని లకింపూర్ ఖేరిలో రైతులపై అమానుషమైన దాడి జరిగిందని, నలుగురు రైతులు మృతి చెందారని,15 మంది రైతులు గాయపడ్డారని,హోమ్ శాఖ సహాయ మంత్రి అజరు మిశ్రాని రావాల్సిన మీటింగ్ స్థలం వద్ద నిరసన తెలిపి తిరిగి వెళ్తున్న రైతుల పై మంత్రి కుమారుడైన ఆశిష్ మిశ్రా తన సహచరులు, గుండాలతో కలిసి దాడి చేసి, కాలి నడకన వెళ్తున్న వారి పై తమ వాహనాలను ఆమానుషంగా ఎక్కించారన్నారు. అంతే కాక తుపాకి కాల్పులు కూడా చేశారని అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత 10 నెలలుగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న రైతులపై ఈ రకమైన దాడులకు పాల్పడడం నీచమైన చర్య అన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ రకమైన దాడులను ఖండించాలని, ఈ దారుణ కాండలో తుపాకీ గుండ్లకి ఒక రైతు, వాహనం దాడిలో మరో ముగ్గురు రైతులు మరణించారు. 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేసి రైతులు కొరిన విధంగా కనీస మద్దతు ధరల చట్టం సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు %ఎష్ట్ర%. మునిలయ్య, శ్యామ్ సుందర్, తావు నాయక్, జంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సంక్షేమ స్వర్ణయుగంగా స్వరాష్ట్ర తెలంగాణ: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 20 అక్టోబర్ ప్రజాపాలన : కుల మతాలకు అతీతంగా ఆడబిడ్డల పెళ్లిళ్లలో పెద్దన్నగా తోడుంటూ కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాల రూపంలో కెసిఆర్ తోడైనిలుస్తున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పెళ్లిళ్ల సమయంలో పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా ఆడపిల్లల పెళ్ళికి కల్యాణలక్ష్మి షాదిముబారక్ సంక్షేమ పథకాలతో ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. వికారాబాద్ మండలానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలలో కోవిడ్ నిబంధనలు పాటించాలి: డిఐఈఓ శ్రీధర్ సుమన్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (ప్రజాపాలన) : జిల్లాలో 25 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలలో %జూశీఙఱం% నిబంధనలు పాటించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డి ఐ ఈ ఓ శ్రీధర్ సుమన్ అన్నారు. బుధవారం ఇంటర్ విద్యా కార్యాలయంలో పరీక్ష నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టో డియండ్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 24 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష (గత విద్యా సంవత్సరం విద్యార్థులకు) మాత్రమే నిర్వహించనున్నారని, జనరల్ విద్యార్థులు 43 26, ఒకేషనల్ 882 మొత్తం 52 06, మంది విద్యార్థులు పరీక్ష చేస్తున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేసినప్పుడు కాస్టో డియండ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ రెవెన్యూ విద్య వైద్య అధికారులకు లేఖలు రాసి విద్యార్థులకు తగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కఊమిటీ సభ్యులు, నైతం శంకర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ఆత్మకథలు - కథనాలు

ఉదాహరణకు మనం ఉదయం ఐదు గంటలకు లేచిన్నుంచి రాత్రి పది గంటలకు పడుకునేదాక చేసే పనులు, ఆలోచనలు, మనుషులతో కలిసే భిన్న విశేషాలు రాస్తే ఆ ఒక్కరోజు జీవితమే ఎంతో వైవిధ్యపూరితంగా ఉంటుంది. రాత్రి కలలు, కలిగే భయాలు, తెల్లవారేదాక నిద్రలేని రాత్రులు ఇది అదనం. ఇలా ఒక్కరోజు జీవితంలోనే వైవిధ్యం ఉన్నప్పుడు రోజులు వారాలుగా, వారాలు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా, సంవత్సరాలు దశాబ్దాలుగా మారినప్పుడు అది అంతా రికార్డు చేయడం ఊహకందదు. ఈ పని కూడా అప్పుడప్పుడు కొందరు ప్రయత్నించారు. ఉప్పల లక్ష్మణరావు 'అతడు, ఆమె' అనే రచనలో ఈ ప్రయత్నం చూడవచ్చు. డా।। జైశెట్టి రమణయ్య నా క్లాస్‌మేట్ రామ్మోహన్ అన్న. ఆయిన మాకు కొంతకాలం టీచర్ కూడా. ఆయన 18వ యేట టీచర్‌గా ఉద్యోగంకి ఎక్కిన రోజునుండి రోజువారి దినచర్యను డైరీలో రాస్తూ వచ్చారు. అలాంటి 60 డైరీలను ఒక సంపదగా జాగ్రత్త పరిచారు. ఒక్కొక్క డైరీ నుంచి ఆ సంవత్సరపు ముఖ్యాంశాలను సంక్షిప్తంగా మలిచి రాసి కంపోజ్ చేయించాడు. అలా దశాబ్దాల డైరీ నుండి క్రోడీకరించి పెద్ద సైజులో 600 పేజీల సంకలనంగా ప్రింటు కాపీ తీయించారు. బైండింగ్ చేయించారు. కొడుకులు, బిడ్డలు, వియ్యంకులకు తలా ఒక కాపీ ఇచ్చాడు. నేను చదివి నా అభిప్రాయం రాశాను. దాన్ని ముందుమాటగా చేర్చారు. ఆ సంకలనం చరిత్రకన్నా గొప్పగా, నవలకన్నా గొప్పగా ఉందని నా అభిప్రాయం వ్యక్తం చేశాను. అలా రోజువారీ దినచర్యల ముఖ్యాంశాలను క్రోడీకరించి రాస్తే అది ఆయా ప్రాంతాల, జాతుల, సామాజిక వర్గాల చరిత్రని, పరిణామాన్ని అద్భుతంగా తెలియజేస్తుంది. నాకు ఆ అవకాశం రాలేదు. నిరుద్యోగిగా తొమ్మిదేళ్ళు జీవించడం వల్ల అలాంటి క్రమశిక్షణాయుత జీవితం, దినచర్య రాయడం అసాధ్యమైపోయింది. ఇకనుండైనా యువతరం దీన్ని దృష్టిలో ఉంచుకొని దినచర్యలను, ముఖ్యాంశాలను డైరీలో రోజువారీగా రాస్తే కొన్ని దశాబ్దాల తర్వాత అది వారికే కాకుండా, మొత్తం సమాజానికి పనికివచ్చే సంకలనంగా అందులోని అంశాలు ఉపయోగపడతాయి. 1980ల నుండి దేశవ్యాప్తంగా పల్లెనుండి ఢిల్లీదాక రాష్ట్రంలో, దేశంలో చేసిన వందలాది ప్రసంగాలు, పర్యటనలు అనేక జీవిత పరిణామాలను, మేము పుట్టి పెరిగిన సామాజిక పరిణామాలను, ఆయా ఉద్యమాలు మమ్మల్ని ప్రభావితం చేసిన తీరును, మమ్మల్ని మలిచిన తీరును ప్రసంగిస్తూ రావడం జరిగింది. వర్తమాన జీవితానికి మేము గడిచివచ్చిన జీవితానికి నిరంతర సంభాషణగా అల్లుతూ, వర్తమాన ఉద్యమ ఆచరణ ఆవశ్యకతను నొక్కి చెప్పడం జరిగింది. అనేక కార్యక్రమాలను, నినాదాలను, వ్యూహం, ఎత్తుగడలను రూపొందించి అందించడం జరిగింది. వామపక్ష ఉద్యమ భావజాలం, జాతీయ భావజాలం, దళిత బహుజన, మహిళావాద, మానవతావాద పరిణామాలను, దృక్పథాలను, బుద్ధుడు నుండి మహాత్మా జ్యోతిబా పూలే, డా।। బి.ఆర్. అంబేద్కర్ దాకా గల సామాజిక భావజాల పరిణామాలను, సాహిత్య పరిణామాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ రావడం జరిగింది. అందులో శతాంశమైనా అక్షరబద్ధం కాలేకపోయాయి. రాయదలచుకున్న, రాయాల్సిన సాహిత్యంలో ఐదు, పది శాతమైనా రాయలేకపోయాను. తెలంగాణ సామాజిక ఉద్యమాల అనివార్యత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆవ శ్యకత, జీవితం గురించిన పరిమితులు, రాజ్యం విధించిన పరిమి తులు, పత్రికారంగం, ప్రచురణా రంగం, సీమాంధ్ర ఆధిపత్యం వంటి పరిమితులు కారణంగా నాలాంటివాళ్ళు వందలాదిమంది ఎదగకుండా, నీరందని మొక్కలా మిగిలిపోయారు. గిడసబారిపోయారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## రాంరెడ్డి సహకారంతో మూసి కాల్వకు మరమ్మతులు



యాదాద్రి అక్టోబర్ 20 వలిగొండ ప్రజాపాలన ప్రతినిడి మండల పరిధిలోని వేములకొండ సమీపంలోగల మూసి పెద్ద కాల్వకు ఇటీవల కురిసిన భారివర్షాలకు గండి పడటంతో ఆయకట్టు పొలాలు నీటమునిగిపోయి రైతులు నష్టపోతారని తన వంతు సహాయంగా ఎంపిటిసి సామ రాంరెడ్డి సొంత నిధులతో బుధవారం జెసిబితో మట్టిని పోసి కాల్వ గండిని పూడ్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు పులిపలుపుల రాములు,చెక్క సత్తయ్య,దాసరి శ్రీరాములు,కోట మత్స్యగిరి,తోటకూరి యాదయ్య,అయిలి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అలయ్-బలయ్ కార్యక్రమం




యాదాద్రి జిల్లా అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి పోర్టు అధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా శుభాకాంక్షలు తెలియజేసే అలయ్-బలయ్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, న్యూ క్లబ్ తెలంగాణ రీజియన్ శెట్టి బాలయ్య యాదవ్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ఒకరికొకరు కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేయడానికి అలయ్-బలయ్ కార్యక్రమం ద్వారా అందరినీ ఏకం చేయడం చాలా బావుందని కొనియాడారు. ఈ విధంగానైనా అందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వంగేటి సూర్య ప్రకాష్ రెడ్డి చెప్పారు. భావి తరాలు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా ఉండాలని ముఖ్యంగా నేటి యువతకు కుటుంబ విలువలు మరియు సమాజం పట్ల బాధ్యత ఎంతో ముఖ్యం అని మాజీ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భువనగిరి లోనివైయస్సార్ ఏసీ గార్డెన్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దసరా పండుగ తర్వాత ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేయడానికి అనువుగా అలయ్-బలయ్ కార్యక్రమం నిర్వహించినారు. అధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి, కార్యదర్శి జిట్ట భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎంపల్ల వెంకట్ రెడ్డి, చిల్కూరి వెంకట్ రెడ్డి, బచ్చు నాగేందర్,వంగేటి సూర్య ప్రకాష్ రెడ్డి, వారాల రామ కృష్ణా రెడ్డి,చిల్కురి బలరాం రెడ్డి, పాదం బలరాం, రితీష్ కుమార్ సాహు,రంగ భరత్ కుమార్,కీసరి ఉపేందర్ రెడ్డి,సబ్బుకర్ వెంకటేష్, బొడ్డు కృష్ణయ్య,బోయ పల్లి మహెందర్ రెడ్డి తదితరులు అలయ్-బలయ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిట్యాల నూతన కార్యవర్గం ఎన్నిక. అధ్యక్షుడిగా మందడి జనార్ధన్ రెడ్డి, కార్యదర్శిగా తీగల కృష్ణ కుమార్, ఉపాధ్యక్షుడుగా మల్లేశం మరియు కోశాధికారిగా దేవరపల్లి బలవంతరెడ్డి ఎన్నిక అయినట్లు డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. నార్కెట్ పల్లి న్యూ వివేరా హెటల్ లో రోటరీ క్లబ్ సమావేశం చైర్మన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ ఎన్వీ హనుమంతరెడ్డి, న్యూ తెలంగాణ రీజియన్ అసిస్టెంట్ గవర్నర్ దిడ్డి బాలాజీ, భువనగిరి క్లబ్ మాజీ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి తదితరులు హాజరైనారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పలు సేవా కార్యక్రమాలను వక్తలు కొనియాడారు. చిట్యాల రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం సభ్యులతో చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామకం పత్రాలను అందజేశారు. భువనగిరి పోర్ట్ రోటరీ క్లబ్ కార్యదర్శి జిట్టా భాస్కర్ రెడ్డి చిట్యాల ప్రముఖులు ప్రాథమిక సభ్యులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# మధిర టిడిపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన, ఖండన




మధిర అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఈ రోజు మధిర నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిన్న ఆంధ్ర రాష్ట్రంలో గూండాలు జరిపిన కేంద్ర తెలుగు దేశం పార్టీ ఆఫీస్ , జిల్లా కార్యాలయాలపై , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , ఇండ్లపై జరిపిన %ణతీ%. రామనాథం మాట్లాడుతూ దేశంలో , చరిత్రలో ఎప్పుడు ఇలాంటి దాడులు ఇలాంటి సంస్కృతి , ఎన్నడు లేవని . ఇది ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ నియంత హిట్లర్ , తలిభన్గా పరిపాలన సాగిస్తున్నాడు , త్వరలోనే సమరగీతం పాడతారు . ప్రజలు అని , ప్రజాస్వామ్యం బతకాలంటే అన్ని పార్టీలు ఖండన ఇవ్వాలని కోరారు . అనంతరం N.T.R. విగ్రహం సమీపంలో జగన్ దిష్టి బొమ్మను దహనం చేయటం జరిగింది . తరువాత అంబెక్టర్సెంటర్లో ఉన్న N.T.R విగ్రహానికి N.T.R సర్కిల్ లో ఉన్న N.T.R విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు - మల్లాది హనుమంతరావు . మార్నిడి పుల్లారావు , చేకూరి శేఖర్ ఎ బాబు , మేడిపల్లి రాణి , మాదల నరసింహారావు , పగిడిపల్లి కాశిరావు , వాసిరెడ్డి ప్రకాశరావు , కోనేరు రాణి , మన్నేపల్లి ఎ రత్నకుమారి , %ఎష్ట్ర% . కృష్ణారావు , %ంఎఱ% బాజి , మేడ వెంకటేశ్వరరావు , గద్దల సుందరరావు , రామనాథం , మాధవరావు , యలమంచిలి శివ , మాట్లా నవీన్ . సాయి పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు



మధిర అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని తొర్లపాడు,నిధానపురం గ్రామాల లోని పలువురు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ. లిమధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కలి దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క సిఫార్సు మేరకు పలువురికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు అయ్యాయి. కాగా అట్టి చెక్కులను ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిశోర్,లి చేతుల మీదుగా అందించటం జరిగింది,లబ్ధిదారులకు వివరాలు. %ఱ% యశోధ. తొర్లపాడు. 11,500,%ఎ% నాగేశ్వరరావు నిధానపురం. 32,500వారికిఅందించటం జరిగిందిఈ కార్యక్రమంలో మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షులు దారా బాలరాజుమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్ సైదల్లి పురం సర్పంచ్ లిపులిబండ్ల చిట్టిబాబులి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి కాంగ్రెస్ నాయకులు లిఆదిములం శ్రీనివాసరావు, వెంపటి రమేష్‌లి మొదలగు వారు పాల్గొన్నారు.

# పట్టాభి వ్యాఖ్యలను ఖండిస్తూ ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మొండితోక అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ



నందిగామ అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: పట్టాభి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ శ్రేణులు నగరం లో ర్యాలీ నిర్వహించి బయలుదేరారు ఈ ర్యాలీ ని ర్వహణఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చై ర్మన్ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో చేప ట్టారు. ఈ ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి వ్యక్తిగతంగా దూషి స్తే తీ వ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారుమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిక్కుమాలి న ఆలోచనలు మాని ,బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు మా దేవుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై పిచ్చి వ్యాఖ్యలు చేస్తే టిడిపి నాయకుల నాలుకలు చీరేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రే ణులు నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలకు వేలాడుతున్న పిచ్చి తీగల వెంటనే తొలగించాలి: సిపిఐ పెరుమలపల్లి ప్రకాష్ రావు



మధిర, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి 5 వార్డులో విద్యుత్ తీగలకు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి విద్యుత్ తీగలకు అల్లుకోవడం వల్ల మంటలు చెలరేగుతున్నాయి సిపిఐ సహాయ కార్యదర్శి పెరుమలపల్లి ప్రకాష్ రావు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు వేలాడుతున్న పిచ్చి తీగలు వేలాడుతూ ఉండడం వల్ల రాత్రి సమయంలో మంటలు చెలరేగి ట్రాన్స్ ఫారం వద్ద ఫీజు ఎగిరిపోవటం జరుగుతుందని దీనివల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పిచ్చి తీగలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి



ఇబ్రహీంపట్నం అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్ కూడలిలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి వనపర్తి ఇన్చార్జ్ శ్రీ బోసు పల్లి ప్రతాప్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని ప్రపంచానికి అందించిన గొప్ప మహర్షి వాల్మీకి ఆయన మహా తపస్సుతో జ్ఞానోదయమై రామాయణాన్ని రచించాడు. కాబట్టి అంతటి గొప్ప మహర్షి జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ అనంతయ్య బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్ కిసాన్ మోర్చా నాయకులు నల్ల వెల్లి నిరంజన్ రెడ్డి, ఎస్సీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జ్ కొండ్రు పురుషోత్తం తుర్కయాంజల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తుళ్ళ నరసింహ గౌడ్, బిక్షపతి యువ మోర్చా నాయకులు నరసింహారెడ్డి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కంచనాని దాస్, మైలారం బాబు శ్రీకాంత్ రెడ్డి మహిళా నాయకురాలు రజిని మల్లెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెట్టి మంజుల కుటుంబానికి 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సీ అందజేత



ఇబ్రహీంపట్నం అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలం రాయిపోల్ గ్రామానికి చెందిన జెట్టి మంజుల ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిది నుండి 2,50,000 రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు, మంజూరైన ఎల్ఓసి ని బుధవారం జెట్టి సత్యనారాయణ మంజుల కూతురు లావణ్యకు అందజేసిన సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎం పి టి సి 1 అచ్చన శ్రీశైలం, ఎం పి టి సి 2 గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి, తెరాసమండల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ అచ్చన బాలరాజ్, వార్డ్ మెంబెర్లు , కో ఆప్షన్ నెంబర్ లు బియ్య సుధాకర్ గౌడ్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు డొంకని బాలు గౌడ్, తెరాస ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చింతలనవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోదల లక్ష్మారెడ్డి, తెరాసపార్టీ సీనియర్ నాయకులు పోలగొని స్వామి గౌడ్, చీనెలి నరసింహ, కానాపురం శ్రీధర్, కసరమోని కృష్ణ, మరియు రైతు కోఆర్డినేటర్ మడిగే మీది జంగారెడ్డి, టిఆర్ఎస్వి మండల యూత్ ప్రెసిడెంట్ దొండ మనీష్ రెడ్డి, ఎస్సీ సెల్ తెరాస గ్రామ అధ్యక్షుడు సురేందర్, తెరాస గ్రామ యూత్ ప్రెసిడెంట్ మిర్యాల యాదగిరి, పొలాగోని చిన్న స్వామి, చౌదర్పల్లి రాజు, దొండ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## కొమురం భీం విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



బీరుపూర్, అక్టోబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: బీరుపూర్ మండల్ చిత్రవేణి గూడెం గ్రామ పంచాయతీలో కుమ్రం భీం 81వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ చిక్రం సుగుణ ఉప సర్పంచ్ భీము వార్డ్ మెంబర్లు రాష్ట్ర కమిటి నాయకుడు చిక్రం భీంరావ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చిక్రం మారుతి ఉపాధ్యక్షులు రాజు గంగారాం సీతారాం బిలాజీ రావు విద్యార్థి సంఘం నాయకులు రాజు జంగు పటేల్ లచ్చు పటేల్ ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొని కుమ్రం భీమ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేశారు.

# 'రాజావిక్రమార్క' రిలీజ్ డేట్ ఇదిగో

ఆర్ ఎక్స్ 100 సినిమాతో హీరోగా పరిచయం అయ్యి మొదటి సినిమాతోనే నటుడిగా మంచి పేరును దక్కించుకోవడంతో పాటు కమర్షియల్ సక్సెస్ ను కూడా దక్కించుకున్న కార్తికేయ ప్రస్తుతం వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ఒక వైపు హీరోగా నటిస్తూనే మరో వైపు విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తున్న కార్తికేయ ఈ దీపావళికి తన రాజావిక్రమార్క సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు. విభిన్నమైన బ్యాక్ డ్రాప్ తో రూపొందిన ఈ సినిమాను నవంబర్ 12న విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. శ్రీ సారిపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా లో కార్తికేయ లుక్ మరియు పాత్ర తీరు చాలా డిఫరెంట్ గా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఒక కమర్షియల్ హీరోగా పేరు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో కాకుండా మంచి సినిమాలు చేయాలనే ఉద్దేశ్యంతో కార్తికేయ బ్యాక్ టు బ్యాక్ మంచి స్క్రిప్ట్ లను ఎంపిక చేసుకుంటున్నాడు. అలాంటి సినిమానే రాజా విక్రమార్క. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుని ఎప్పుడో రావాల్సి ఉన్నా కూడా కరోనా కారణంగా ఆలస్యం అయ్యింది. ఈ ఏడాదిలోనే సినిమాను విడుదల చేయాలనే పట్టుదలతో నవంబర్ 12న ఇతర సినిమాలు పోటీకి ఉన్నా కూడా విడుదలకు సిద్ధం అయ్యారు. పెద్ద ఎత్తున అంచనాలున్న రాజావిక్రమార్క సినిమాను పెద్ద ఎత్తున దీపావళికి విడుదల చేయబోతున్నారు. నవంబర్ 12వ తారీకున నాగశౌర్య నటించిన 'లక్ష్య' మరియు ఆనంద్ దేవరకొండ నటించిన 'పుష్పక విమానం' విమానం సినిమాలు విడుదల కాబోతున్నాయి. ఈ రెండు సినిమాలతో కార్తికేయ రాజావిక్రమార్క సినిమాను కూడా విడుదల చేయబోతున్నారు. ఈమధ్య కాలంలో కార్తికేయ స్టార్ డమ్ బాగా పెరిగింది. ఆయన అజిత్ తో వాలిమై సినిమాలో కీలక పాత్రలో నటించడం వల్ల ఆయనకు తమిళంలో కూడా మంచి పేరు రావడం ఖాయం అంటున్నారు. వాలిమై తర్వాత కార్తికేయ తెలుగు మరియు తమిళంలో వరుసగా సినిమాలు చేయడం ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## రొమాంటిక్ - వరుడు కావలెను.. బిగ్ క్లాష్




డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ తనయుడు పూరి ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమా విడుదల విషయంలో చాలా నెలలుగా ఉన్న సస్పెన్స్ కు తెర దించి ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు పూర్తి చేశారు. నిన్న డార్లింగ్ ప్రభాస్ తో ట్రైలర్ లాంచ్ చేయించి సినిమాపై అంచనాలు పెంచేశారు. ట్రైలర్ తో యూత్ ఆడియన్స్ లో కాస్త ఆసక్తి పెరిగింది. పూరి మార్క్ కనిపించడంతో పాటు మాస్ ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే కంటెంట్ అంటూ రొమాంటిక్ సినిమా పై అంచనాలు పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ను రూపొందించినట్లుగా చెబుతున్నారు. ఇక అదే 29వ తారీకున నాగ శౌర్య హీరోగా రీతూ వర్మ హీరోయిన్ గా నటించిన వరుడు కావలెను సినిమాను కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈమధ్య కాలంలో ప్రముఖ నిర్మాతగా పేరు బాగా పాపులర్ అయిన నాగ వంశీ సూర్యదేవర వరుడు కావలెను సినిమాను నిర్మించడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. భీమ్లా నాయక్ నిర్మాత నిర్మించిన సినిమా అవ్వడం వల్ల మార్కెట్ లో వరుడు కావలెను కు మంచి డిమాండ్ ఉంది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. ఈ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ ముందుకు వచ్చేందుకు చాలా రోజులుగా వెయిట్ చేస్తున్నాయి. రొమాంటిక్ మాస్ మసాలా ఎంటర్ టైన్ మెంట్ తో కూడుకున్నదిగా ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతోంది. యూత్ ఆడియన్స్ కు ఖచ్చితంగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ సన్నివేశాలు మరియు పూరి ఆకాష్ చెప్పే రొమాంటిక్ డైలాగ్స్ వీటన్నింటి వల్ల రొమాంటిక్ ఒక యూత్ ఫుల్ మూవీగా నిలుస్తుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇక వరుడు కావలెను విషయానికి వస్తే ఇప్పటి వరకు వచ్చిన పాటలు మరియు స్టిల్స్ వీడియోలను చూస్తుంటే సినిమా ఒక మంచి డీసెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఉంటుందనిపిస్తుంది. పెద్ద ఎత్తున అంచనాలున్న ఈ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం ఖాయం అంటున్నారు. కరోనా కారణంగా వాయిదా పడ్డ సినిమాలన్నీ కూడా మూకుమ్మడిగా బాక్సాఫీస్ వద్దకు దూసుకు వస్తున్నాయి. అందుకే ఈ సినిమాలు రెండు గ్యాప్ లేకుండా విడుదల చేయాల్సి వస్తుందని నిర్మాతలు అంటున్నారు. ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకోవాలని తెలుగు సినిమా ప్రేమికులు కోరుకుంటున్నారు. నాగశౌర్య వరుస ఫ్లాప్ లతో కాస్త లో లో ఉన్నాడు. ఇలాంటి సమయంలో ఆయనకు ఈ సినిమా సక్సెస్ ఖచ్చితంగా మంచి బూస్ట్ గా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. ఇక హీరోగా మెహబూబాతో పరిచయం అయిన పూరి ఆకాష్ కు ఆ సినిమా నిరాశ మిగిల్చింది. మరి ఈ సినిమాతో అయినా ఆకాష్ హీరోగా సక్సెస్ అవుతాడేమో చూడాలి. ఈ రెండు సినిమాలు మినిమం యావరేజ్ టాక్ దక్కించుకున్నా కూడా మంచి వసూళ్లు రాబట్టడం ఖాయం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అఖిల్ హిట్ సాధించడం ఎంతో సంతోషం గా ఉంది: అల్లు అర్జున్



హైదరాబాద్ లో జరిగిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సక్సెస్ మీట్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో అల్లు అర్జున్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేయడం జరిగింది. అంతేకాక అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రం తో హిట్ సాధించడం పట్ల అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అఖిల్ ను చూసినప్పుడల్లా బ్రదర్ లా భావిస్తా అని, అఖిల్ ప్రారంభానికి ముందు, మరియు అఖిల్ ఎంట్రీ గురించి నాగార్జున సర్ తో తన అభిప్రాయాలను పంచు కొనేవాడ్ని అని అన్నారు. అదే విధంగా పూజా హెగ్డే పై సైతం బన్నీ ప్రశంసల వర్షం కురిపించారు. %ణయి% మరియు అల వైకుంఠ పురంలో తనతో నటించింది అని, తను నటిగా మెరుగు పడటం మాత్రమే కాకుండా, ప్రతి సినిమాతో మరింత అందంగా కనిపిస్తుంది అని అన్నారు. అల్లు అర్జున్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ కి, నిర్మాతలు అయిన బన్నీ వాసు, వాసు వర్మ లకి, అల్లు అరవింద్ లను అభినందించారు. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రం సక్సెస్ సాధించిన విధంగా రాబోయే సినిమాలని ప్రోత్సహించాలి అని ప్రేక్షకులను బన్నీ కోరారు.

## నాగార్జున ఘోస్ట్ లో ఏజెంట్ అఖిల్



కింగ్ నాగార్జున ఇటీవల బ్యాక్ టు బ్యాక్ డిఫరెంట్ జానర్ చిత్రాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. నవతరం హీరోలకు పోటీగా కాకుండా వైవిధ్యమైన కథలు.. పాత్రలను ఎంపిక చేసుకుని నాగ్ పరుగులు తీస్తున్నారు. మార్కెట్ లో తనదైన బ్రాండ్ తో సక్సెస్ అయ్యే జానర్లని నాగ్ టచ్ చేస్తున్నారు. కమర్శియల్ గా సినిమాలు వర్కౌట్ అయ్యేలా పక్కా ప్లాన్ తో బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్నారు. హారర్ జానర్ మూవీ రాజుగారి గది-2 లో రుద్ర పాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే. ఆ పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. నాగార్జున లాంటి స్టార్ అలాంటి పాత్ర పోషించడంతో సినిమాకు మైలేజ్ దక్కింది. ఇప్పుడు అలాంటి మరో డిఫరెంట్ ప్రయత్నం చేస్తున్నారు. నాగార్జున మరోప్రయోగానికి పూనుకున్నట్లు తెలుస్తోంది. కింగ్ నాగార్జున ప్రధాన పాత్రలో ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో ఘోస్ట్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇది హారర్ థ్రిల్లర్ చిత్రమని ఫస్టు లుక్ మోషన్ పోస్టర్ తోనే అర్థమైంది. పోస్టర్ డిజైన్ ఆద్యంతం ఆకట్టుకుంది. బ్లాక్ అండ్ వైట్ లో డిజైన్ చేసిన పోస్టర్ లో నాగార్జున లుక్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది. తొలి పోస్టర్ లుక్ తోనే ఘోస్ట్ పై బెస్ట్ ఇంప్రెషన్ పడింది. థ్రిల్లర్..సస్పెన్స్ అంశాలు హైలైట్ గా ఉంటాయని తెలుస్తోంది. ఇందులో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. తాజాగా ఈ చిత్రంలో అక్కినేని అఖిల్ కూడా భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అఖిల్ ఇందులో గెస్ట్ రోల్ చేస్తున్నట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది. మరి ఈ ఛాన్స్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు కల్పించారా? లేక కింగ్ ఆఫర్ చేసారా? అన్నది తెలియాలి. మల్టీస్టారర్ ట్రెండ్ లో తండ్రులతో వారసులు కలిసి నటించడం ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న ఆచార్యలో కుమారుడు రామ్ చరణ్ ఓ కీలక పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అఖిల్ ముందుకు వచ్చాడా? అన్న సందేహం రాక మానదు. ఇటీవలే అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తో తొలి సక్సెస్ అందుకున్నాడు. ప్రస్తుతం సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఏజెంట్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## ఏఎంబీ సినిమాస్ లో లవ్ స్టోరీ హవా!




అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి హీరో హీరోయిన్ లుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన లవ్ స్టోరీ చిత్రం సూపర్ హిట్ విజయం సాధించింది. ఈ చిత్రం యూ ఎస్ లో సైతం భారీ వసూళ్ళను రాబట్టడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో లవ్ స్టోరీ చిత్రం ఇప్పటికీ డీసెంట్ వసూళ్లను రాబడుతోంది. తాజాగా ఈ చిత్రం వసూళ్ల పై ఏ ఎం బీ సినిమాస్ సోషల్ మీడియా ద్వారా ఒక పోస్ట్ చేయడం జరిగింది. లవ్ స్టోరీస్ సక్సెస్ స్టోరీస్ అంటూ చెప్పుకొచ్చింది. దాదాపు 251 షో లకి గానూ ఏ ఎం బీ సినిమాస్ లో మొత్తం 48,233 మంది సినిమాను చూసినట్లు తెలపడం జరిగింది. ఈ మేరకు కోటి రూపాయలు కలెక్ట్ చేసినట్లు ప్రకటించడం జరిగింది. ఈ చిత్రం ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, కంగ్రాట్స్ తెలపడం జరిగింది.

## సూపర్ హిట్ వెబ్ సిరీస్ తెలుగులో..!




తెలుగు లో ఓటీటీ మార్కెట్ విపరీతంగా పెరుగుతోంది. కరోనా ముందు వరకు ఎక్కడో కింది స్థాయిలో ఉన్న ఓటీటీ మార్కెట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున పెరిగింది. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రేక్షకులు కూడా పెద్ద ఎత్తున తెలుగు కంటెంట్ ను చూసేందుకు ఓటీటీ లను ఆశ్రయిస్తున్నారు. దాంతో పెద్ద ఎత్తున ఓటీటీలు వెబ్ సిరీస్ లను మరియు కొత్త సినిమాలను విడుదల చేస్తున్నాయి. ఇప్పటికే తెలుగు ఓటీటీ అనగానే ఆహా గుర్తుకు వచ్చేంతగా ఆహా వారు కంటెంట్ ఇస్తున్నారు. ఇక ఇండియాలో టాప్ లో ఉన్న అమెజాన్ ప్రైమ్ మరియు హాట్ స్టార్ ను చేరుకునేందుకు గాను నెట్ ఫ్లిక్స్ విపరీతంగా ప్రయత్నాలు చేస్తోంది. నెట్ ఫ్లిక్స్ లో భారీ ఎత్తున హాలీవుడ్ వెబ్ సిరీస్ లు వస్తూ ఉంటాయి. ఈ మద్య కాలంలో తెలుగు పై కూడా నెట్ ఫ్లిక్స్ దృష్టి పెట్టింది. ఇండియన్ మార్కెట్ లో టాప్ లో ఉండాలంటే తెలుగు తో పాటు సౌత్ భాషల మార్కెట్ కీలకంగా భావిస్తున్న నెట్ ఫ్లిక్స్ తెలుగు ప్రేక్షకుల కోసం భారీ ఎత్తున కంటెంట్ ను తీసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యింది. ఇప్పటికే తెలుగు కు చెందిన పలు సినిమా లను కొనుగోలు చేసిన నెట్ ఫ్లిక్స్ వారు త్వరలో ఒక భారీ సూపర్ హిట్ వెబ్ సిరీస్ ను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా సూపర్ సక్సెస్ ను దక్కించుకుని సెన్సేషన్ ను క్రియేట్ చేసిన స్క్విడ్ గేమ్ ను తెలుగు లో డబ్ చేసి స్ట్రీమింగ్ చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ లోని ప్రధాన పాత్రకు గాను యంగ్ హీరో సత్యదేవ్ తో డబ్బింగ్ చెప్పించబోతున్నట్లుగా తెలుస్తోంది. కేవలం ఆయన డబ్బింగ్ చెప్పి చేతులు దులుపుకోకుండా ఆయనతో వెబ్ సిరీస్ ను ప్రమోట్ కూడా చేయించాలని భావిస్తున్నారట. అందుకోసం ఆయనతో భారీ మొత్తానికి ఒప్పందం కుదుర్చుకున్నారని తెలుస్తోంది. తెలుగు లో నెట్ ఫ్లిక్స్ సొంత కంటెంట్ ను కూడా నిర్మించేందుకు కథలు వింటున్నట్లుగా తెలుస్తోంది. వెబ్ సిరీస్ లు మరియు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అయ్యేందుకు గాను నెట్ ఫ్లిక్స్ ప్రయత్నాలు చేస్తోంది.

## తెలుగు ప్రేక్షకులకు శివ కార్తికేయన్ థాంక్స్!



శివ కార్తికేయన్ హీరోగా, ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం వరుణ్ డాక్టర్. శివ కార్తికేయన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని శివ కార్తికేయన్ నిర్మించడం జరిగింది. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ చిత్రం తమిళం లో మాత్రమే కాకుండా, తెలుగు లో కూడా డబ్ చేయబడింది. ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో మంచి టాక్ తో దూసుకు పోతుంది. ఈ చిత్రం విజయం లో తెలుగు ప్రేక్షకులు సైతం కీలక పాత్ర పోషించడం పట్ల హీరో శివ కార్తికేయన్ సోషల్ మీడియా ద్వారా థాంక్స్ తెలిపారు. ప్రేక్షక మహాశయులు అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు అని అన్నారు. అనిరుధ్ రవి చందర్ సంగీతం అందించిన ఈ చిత్రం విజయం సాధించడం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989